# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | బుధవారం, 27 - డిసెంబర్- 2023| సంపుటి : 16 | సంచిక : 173 | పేజీలు 08 | వెల : 6/-


### అక్రమ నిర్మాణాల అనుమతి పేరిట కొనసాగుతున్న

# అవినీతి పర్వం



- అవినీతి కంపులో జోగాడుతున్న భువనగిరి మున్సిపాలిటీ అధికారులు..
- గృహవాసాల డాక్యుమెంట్లు, లింక్ డాక్యుమెంట్లు, స్థల పరిశీలన అధికారులకు పట్టదు.
- ప్రభుత్వ, వక్ఫ్, పారిశ్రామిక వాడ, వ్యవసాయ భూముల్లో గృహ నిర్మాణాలకు వేలాదిగా అనుమతుల మాయా కాలం?
- టిఎస్ బి పాస్‌లో దరఖాస్తు చేసుకోండి.. కాసుల వర్షం కురిపించి అనుమతులు పొందండి?
- ఫిర్యాదుల అందిన పట్టించుకోని మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు
- యాదాద్రి జిల్లా పరిధిలో క్షేత్రస్థాయి పత్రాల పరిశీలన కరువు అక్రమ నిర్మాణాల అనుమతుల పేరిట వసూళ్ల పర్వం?
- కంచె చేనుమేస్తే ప్రశ్నించే నాధుడు లేరు.. విచారించి అధికారులు లేరు.
- ఇది మున్సిపల్ అధికారుల తీరు...






టైమ్స్ ఆఫ్ వార్త యాదాద్రి(ప్రత్యేక కథనం)





హైదరాబాద్ భాగ్య నగరానికి కూతబెట్టు దూరంలో ఉన్న భువనగిరి మున్సిపాలిటీ 1953లో ఏర్పడిన తెలంగాణలోని మొదటి మున్సిపాలిటీ. ఈ మున్సిపాలిటీ పరిధిలో భువనగిరి పట్టణం, భువనగిరి భాగాయత్. హుస్సేనాబాద్, అనంతరం శివారు సర్వే నెంబర్లల లో కలిగి ఉన్న బంచరాయి, పోరంబోకు ప్రభుత్వ భూములు, వక్ఫ్ బోర్డు, పారిశ్రామిక వాడలో తో పాటు వేలాది అసైన్మెంట్ ప్లాట్లు, చెరువులను అనుసంధానం చేసే నాలాలు, భువనగిరి సబ్ కలెక్టర్, మున్సిపల్ రెసిడెన్షియల్ బంగ్లా సమీపంలో కొల్లగొట్ట బడుతున్న, నాలాలలో వెలుస్తున్న ప్లాట్లకు పటించుకునే అధికారులు కరువయ్యారు. ఎటువంటి డాక్యుమెంట్ వెరిఫికేషన్, రెవెన్యూ రికార్డుల పరిశీలన, సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లోని లింకు డాక్యుమెంట్ల పరిశీలన చేయకుండానే మున్సిపల్ కార్యాలయంలోని అధికారులు వేలాదిగా అక్రమ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అంతేగాక భువనగిరి భాగాయత్. హుస్సేనాబాద్ పరిధిలో కోట్లాది రూపాయల విలువ చేసే 421 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. అందులో 150 ఎకరాల మేర బస్వాపురం బ్యారేజ్ నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి పట్టాలు మంజూరు చేసి మిగతా 200 ఎకరాల ప్రభుత్వ భూములపై అధికారుల కనుసన్నాలలో వెంచర్లు వెలుస్తున్నా పట్టించుకునే అధికారులు కరువయ్యారు. ఇదిలా ఉండగా భువనగిరి మున్సిపాలిటీలో గత తొమ్మిది సంవత్సరాలుగా టౌన్ ప్లానింగ్ అధికారిగా కృష్ణవేణి, గత మూడున్నర సంవత్సరాలుగా టిపిఎస్‌గా నరేష్ విధులను నిర్వహిస్తున్నారు. 20 సంవత్సరాలుగా అటెండర్‌గా పని చేస్తున్న రఈస్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాఈగా పనిచేస్తున్న కృష్ణ వీరికి సహకారిగా ఉంటారు. టౌన్ ప్లానింగ్ అధికారి కృష్ణవేణికి అదనంగా గత నాలుగు సంవత్సరాల క్రితం నూతనంగా ఏర్పడ్డ యాద గిరిగుట్ట మున్సిపాలిటీతో పాటు ఘట్కేసర్ మున్సి పాలిటీలను ఇన్చార్జిలుగా నియమించారు. ఈ రెండు మున్సిపాలిటీలు వేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీలు. టిపిఎస్‌గా పని చేస్తున్న నరేష్‌కు ఆదానంగా హైదరాబాద్ విజయవాడ నేషనల్ హైవేపై నూతనంగా ఏర్పడ్డ చౌటుప్పల్ మున్సి పాలిటీతో పాటు, చిట్యాల మున్సిపాలిటీ అదనపు ఇన్చార్జిగా నియమించారు. ఈ నాలుగు మున్సిపాలిటీలు వేగంగా పారిశ్రామికంగా, కమర్షియల్ భవనిర్మాణాలలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు. ఈ ప్రాంతంలోనైనా భవననిర్మాణం, అపార్ట్మెంట్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణాల కోసం అనుమతి పొందాలంటే సదరు యజమాని, బిల్డర్, ప్లాట్ల డాక్యుమెంట్లు తోపాటు, లేఔట్ పర్మిషన్, పొల్యూషన్ కంట్రోల్ సర్టిఫికేట్, సాయిల్ టెస్టింగ్ సర్టిఫికెట్, ఫైర్ డిపార్ట్మెంట్ క్లియరెన్స్, నాలా సర్టిఫికెట్లతో జత చేసి నిర్మాణాలకు కావలసిన అనుమతి కోసం టిపాస్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. సదరు మున్సిపాలిటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న డాక్యుమెంట్లను డౌన్లోడ్ చేసుకొని స్పాట్ వెరిఫికేషన్ కోసం సందర్శించాల్సి ఉంటుంది. అనుమతి కోరిన ప్లాటు టౌన్ మాస్టర్ ప్లాన్లో వున్నదా, లేఔట్ పర్మిషన్ ఉన్నదా, అనుమతి లేని పేపర్ లేఔట్ లో ప్లాట్లు ఉన్నాయా, ఇంతకు ఆప్లాటు ఏ సర్వే నెంబర్లలో కలిగి ఉన్నది, అనుమానం వస్తే సంబంధిత తహసిల్దార్ నుండి నివేదిక లను తెప్పించుకొని, సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి సెర్చ్ ఈసీ తెప్పించుకొని సమగ్రంగా పరిశీలించిన అనంతరమే నిర్మాణాలకు మున్సిపల్ రూల్స్ ప్రకారం టిపిఓ, కమిషనర్ అనుమతి టేన్ టేటివ్ ప్రొసీడింగ్స్ లను జారీ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ గృహ నిర్మాణాల కోసం చేసుకున్న దరఖాస్తుదారుడు సెక్షన్ 176(9)కింద అధికారులకు తప్పుదోవ పట్టించి పర్మిషన్ తీసుకున్నట్లు ఫిర్యాదులు వస్తే, సెక్షన్ 176(6) అను సరించి ఇక్కడ విచారణ జరిపి అనుమతులను రద్దు చేసే అధికారం మున్సిపల్ అధికారులు ఉన్నప్పటికీ పుట్ట గొడుగుల పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలపై అవినీతి కంపు జోగాడుతున్న కంచె చేను మేసినట్లు అధికారుల వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీరు ఇంఛార్జి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న ప్రాంతాలలో వేలాదిగా అక్రమ నిర్మాణాలు పుట్టుకొస్తున్నాయని పత్రిక లలో ప్రచురితమవుతున్న పట్టించుకోని గురించి విచారించే అధికారులు లేరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



మిగతా 2లో..



# హామీలు నెరవేర్చండి..

**ప్రధాని మోడీకి సీఎం రేవంత్,డిప్యూటీ సీఎం భట్టి విజ్ఞప్తి**

**పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హౌదా ఇవ్వండి**

**విభజన హామీలు, పెండింగ్ నిధుల విడుదల, కేంద్ర ఆర్థిక సహకారం పై చర్చ**


**శాఖల వారీగా వినతులు..**

న్యూఢిల్లీ : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హౌదా కల్పించాలని ప్రధాని నరేంద్ర మోడీకి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పునర్విభజన చట్టం-2014 ప్రకార%ొా% రెండు రాష్ట్రాల్లోనూ ఒక్కో ప్రాజెక్టుకు జాతీయ హౌదా కల్పిస్తామని పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. అందుకనుగుణంగా ఏపీలో పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హౌదా కల్పించినట్టు%ొా% తెలంగాణలోనూ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హౌదా ఇవ్వాలని కోరారు. మంగళవారం మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రి, ఆర్థిక శాఖ చీఫ్ సెక్రెటరీ రామకృ ష్ణారావు లు ఢిల్లీ చేరుకున్నారు. అనంతరం సాయంత్రం 4:30 నిమిషాలకు ఢిల్లీ లోక్ కళ్యాణ్‌మార్గ్ లోని ప్రధాని నివాసంలో మోడీని సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టిలు మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన దాదాపు 15 అంశాలపై ప్రధానికి వినతి పత్రాలు సమర్పించారు. దాదాపు 40 నిమిషాల పాటు సాగిన ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక అంశాలు, పెండింగ్ బకాయిలు, విభజన హామీలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రూపాల్లో రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన దాదాపు రూ. 6, 283 కోట్లను వెంటనే రిలీజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం నుంచి పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలపై ప్రధాని మోడీతో చర్చించినట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శాఖల వారీగా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అనుమతులు, హామీ లపై వినతులు ఇచ్చినట్టు వెల్లడించారు.

**ప్రధాని దృష్టికి తీసుకెళ్లిన అంశాలు**

రాష్ట్రంలో 14 రోడ్లను నేషనల్ హైవేలుగా అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి. ఇందులో

మిగతా 8లో..



# కోరలు చాస్తున్న కరోనా

**తెలుగు రాష్ట్రాల్లో ఆందోళన కలిగిస్తున్న కొవిడ్ మరణాలు**

**తెలంగాణలో రెండు, ఎపిలో ఒక కొవిడ్ మరణం నమోదు**

**రాష్ట్రంలో కొత్తగా 8 కొవిడ్ కేసులు.. అన్నీ హైదరాబాద్‌లోనే**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలుగు రాష్ట్రాల్లో కొవిడ్ మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తెలంగాణలో రెండు, ఆంధ్రప్రదేశ్‌లో ఒక కొవి డ్ మరణం నమోదు కావడం పట్ల తెలుగు ప్రజ లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో దాదాపు ఏడాదిన్నర తర్వాత రెండు కరోనా మ రణాలు నమోదు కాగా, ఆంధ్రప్రదేశ్‌లో ఒక కరోనా మరణం నమోదైంది. ఉస్మానియా ఆస్పత్రిలో ఇతరత్రా ఆరోగ్య సమస్యలతో చనిపోయి న ఇద్దరిలో కొవిడ్ గుర్తించినట్టు ఆస్పత్రి వర్గా లు సైతం ధ్రువీకరించాయి. ఉస్మానియా ఆస్పత్రిలో ఊపిరితిత్తుల వ్యాధితో చేరిన ఓ రోగి మృ తి చెందగా, మరొకరు గుండె సంబంధిత వ్యాధి తో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతి చెందారు ఆ ఇద్దరికి చేసిన వైద్య పరీక్షల్లో కరోనా నిర్ధరణ అయినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. అలాగే ఎపిలోని విశాఖపట్నంలో కెజిహెచ్ ఆసుపత్రిలో కరోనాతో ఆసుపత్రిలో చేరిన ఒక మహిళ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు.

**వేగంగా వ్యాప్తిస్తున్న కొవిడ్ వైరస్**

రాష్ట్రంలో కొవిడ్ వైరస్ మరోమారు వేగంగా వ్యాపిస్తోంది. గడచిన వారం రోజుల్లోనే

మిగతా 8లో..

TIMES OF VARTHA (28-12-23)ff_times of varha main (13-2).qxd 12/27/2023 5:19 AM Page 2




# అక్రమ నిర్మాణాల అనుమతి పేరిట కొనసాగుతున్న

# అవినీతి పర్వం






**(మొదటి పేజీ తరువాయి)..**

అంతేగాక మున్సిపల్ చట్టం 2019కి విరుద్ధంగా మంజూరు చేసిన అనుమతులు రద్దు చేసే ధైర్యం వారికి లేదని పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు. అంతేగాక పట్టణాలలోని ప్రధాన రహదారులలో మున్సిపల్ స్థలాలలో రాజస్థానీ గప్ చుప్ బండ్లు, టీ స్టాల్లు, సిమ్ కార్డుల విక్రేయితలు. దుకాణదారులకు అద్దెకిస్తూ మున్సిపల్ ఆస్తులను ఆక్రమించకుంటున్నట్లు వారి విచారణలలో తెలిన చలనం లేని అధికారులతో దుకాణాల యజమానులు ఇబ్బందులు గురవుతున్నారు.

**ఈ పరిస్థితులలో టైమ్స్ ఆఫ్ వార్త ఇటీవల పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలు చర్యలు చేపట్టని అధికారులు అనే శీర్షికన వార్త ప్రచురితమైంది.**

పట్టణ పరిధిలోని బంజరాహిల్స్ వార్డు పరిధిలో 360 చదరపు గజాలలో నిర్మించబడుతున్న నిర్మాణంపై టైమ్స్ ఆఫ్ వార్త ఆరా తీయగా నమ్మలేని నిజాలు వెలుగు చూస్తున్నాయి. భువనగిరి హుస్సేనాబాద్ రూరల్ ఖాస్ర, పహాని, ధరణిని పరిశీలించగా సర్వేనెంబర్.140/ఆ, లో4-08 ఎకరాలు, సర్వేనెంబర్ 141/ఆ లో 3 ఎకరాల తరి పట్టా భూములు కలిగి ఉన్నాయి. ఇట్టి భూములను 1981 లో పట్టేదారులు లైన తాడూరు గండయ్య వగైరాల నుండి సోలిపురం సుశీలమ్మ భర్త మధుసూదన్ రెడ్డి డాక్యుమెంట్ 668/1981 ద్వారా కొనుగోలు చేశారు. ఈ సర్వేనెంబర్ 141/ఆ, పక్కనే బంచరా పోరంబొక్కు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 139,157 అనుకొని ఉంది. గతంలో ప్రభుత్వం తారక రామానగర్ నుంచి దనపరెడ్డి ఉన్నత పాఠశాల వరకు పేదలకు వేలాది అసైన్మెంట్ సర్టిఫికెట్లను పంపిణీ చేసింది. సర్వే నెంబర్ 141/ఆ,3 ఎకరాల భూమిలో గతంలో సుశీలమ్మ భర్త మధుసూదన్ రెడ్డి పేపర్ లేఔట్ చేసి విక్రయించిన ప్లాట్ నెంబర్లన్ని గందరగోళ స్థితిలో ఉన్నాయి. రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లన్నిటిని టైమ్స్ ఆఫ్ వార్త పరిశీలించగా. డాక్యుమెంట్ నంబర్ 650/2002 ద్వారా శ్రీ భువన ఎడ్యుకేషనల్ సొసైటీ భువనగిరి అధ్యక్షులు పడాల శ్రీనివాస్ సర్వే నంబర్ 141/ఆ కొనుగోలు చేసిన ప్లాట్ నంబర్స్ 5,6,7 లలో 810 చదరపు గజాలలో 50 గజాలను సింగబోయిన మల్లేశం డాక్యుమెంట్. నెంబర్ 15972/2019లో 50 చదరపు గజాలను కొనుగోలు చేశారు. అదే సొసైటీ అధ్యక్షులు పోలగం నరసింహారెడ్డి, కట్ట స్లీవ్ రాజు సర్వేనెంబర్ 141/ఆ 3 ఎకరాల భూమి కొనుగోలు దారులైన సోలిపురం సుశీలమ్మ చేసిన 5,6,7 ప్లాట్స్ లలో 810 చదురపు గజాల భూమిని కొనుగోలు చేసి డైమెన్షన్‌లో హద్దులు నిర్ణయించుకున్నారు. అదేవిధంగా హీరేకార్ బాలాజీ, హీరే కార్ శ్రవణ్ కుమార్లు ప్లాట్ నంబర్.8/ఎ,8/బి, 9లలో కొనుగోలు చేసిన 390 చదరపు గజాలను

> **తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి మున్సిపాలిటీలో తిష్ట వేసిన టిపిఓ కృష్ణవేణి.**
>
> **నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్న టిపిఎస్ నరేష్..**
>
> **భువనగిరి టిపిఎస్‌కుఅదనంగా వైటిడిఎ యాదగిరిగుట్ట ఘట్కేసర్ మున్సిపాలిటీలు**
>
> **టీపీఎస్ కు అదనంగా హైదరాబాద్ విజయవాడ హైవేపై ఉన్న చౌటుప్పల్, చిట్యాల మున్సిపాలిటీలు.**
>
> **ఇంఛార్జి మున్సిపార్టీలలో సైతం అక్రమ నిర్మాణాలకు మంజూరు అత్రాలు**

డాక్యుమెంట్ నెంబర్.3034 ద్వారా కొనుగోలు చేశారు. ఇదిలా ఉండగా భవన విద్యాసంస్థల ప్రెసిడెంట్ పడాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏ ప్రభాకర్ రెడ్డిలో కొనుగోలు చేసిన ప్లాట్స్ 8/ఏ,8/బి, 9 లలో కలిగి ఉన్న 390 గజాలను డాక్యుమెంట్ నెంబర్ 4178/2018, తేదీ.18-04-2018న సింగనబోయిన మల్లేశం, అతని భార్య సింగర బోయిన అనితల పేర్ల కొనుగోలు చేశారు. మొత్తం పైన భువన ఎడ్యుకేషన్ సొసైటీ చెందిన అధ్యక్ష కార్యదర్శులు వివిధ డాక్యుమెంట్ల ద్వారా కొనుగోలు చేసిన మొత్తం 1200 గజాలలో 50 గజాలు, 390 భూమి మొత్తం 440 చదురపు గజాల భూమిని సింగనబోయిన మల్లేశం, అనితలు కొనుగోలు చేశారు. డాక్యుమెంట్ నెంబర్ 699/ 2001, తేది : 22-2-2001,700/ 2001, తేది: 22-2-2001, 15972/2019,ది.16-9-2019, 650/ 2002 తేది: 11-03-2002, నెం.4178/2018,తేది: 18-4-2018, నెం. 3034/ 2001,తేది: 16-07-2001, లలో పేర్కొనబడిన ప్లాట్ నెంబర్లు, డైమెన్షనన్ లలో పేర్కొనబడిన హద్దులు అంతన పొంతన లేకుండా ఉన్నాయనీ డాక్యుమెంట్లు స్పష్టం చేస్తున్నాయి. అంతేగాక భువన విద్యాసంస్థల అధ్యక్ష, కార్యదర్శులు సర్వేనెంబర్ 141/ఆ లో కొనుగోలు చేసిన మింజుంల భూమి పోగా మిగిలిన ప్లాట్ల భూమి ఎక్కడున్నదో మిలియన్ డాలర్ల ప్రశ్న. అంతేగాక ఈ ప్లాట్ లలో సర్వే నెంబర్ 139 లో గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన గీస అంజయ్య, చింథం సత్యనారాయణ, యాకు బీబీ లకు చెందిన తల 75 గజాలు అనగా 225 చదరపు గజాలలో బేస్మెంట్లు కలిగి ఉన్న ప్రభుత్వ భూమిలో సదరు నిర్మాణం చేపట్టే యజమాని నిర్మాణానికి అనుమతులు పొందారని స్థల నివేశిక ధ్రువీకరణ పత్రాలు పొందిన లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. సదరు సింగన పోయిన మల్లేశం, అతని భార్య అనిత కొనుగోలు చేసిన భూమి ఏ ప్లాట్ల లలో భవన నిర్మాణం చేసేందుకు భువనగిరి మున్సిపాలిటీ నుండి ఇన్స్టంట్ అప్రూవల్ లెటర్ నెంబర్. 283911/బిఎన్‌జి/108/2023 తేది: 22-05-2023 ద్వారా అనుమతి పొందినారు. కానీ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టకుండా ప్రలోభాలకు గురై జారీ చేసిన అనుమతుల ద్వారా డాక్యుమెంట్ నెంబర్ 2837/2023 తేది: 1-4-2023, ద్వారా బ్లాంక్ ఖాళీ మోర్టిగేజ్ రిజిస్ట్రేషన్ చేసి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో మెమోరెడం డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్ డాక్యుమెంట్ నెంబర్.8626/2023.18 అక్టోబర్ 2023 ద్వారా.48 లక్షల రూపాయల లోన్ తీసుకోవడం జరిగింది. ఇలా మున్సిపల్ అధికారులు భవన నిర్మాణం కోసం సమర్పించిన దస్తావేజులను సమగ్రంగా పరిశీలించకుండా, ఏ ప్లాట్ లో మల్లేశం కొనుగోలు చేసిన భూమి ప్లాట్లు భవన నిర్మాణ అనుమతులు ఇవ్వడంతో వారి డొల్లతనం బయట పడింది. ఈ ఒక్క కేసు తోపాటు వారు ప్రాతినిధ్యం వహిస్తున్న మున్సిపాలిటీలలో అక్రమ నిర్మాణాలకు అనుమతించిన అనుమతులను సమగ్ర విచారణ జరిపితే వారు మంజూరు చేసిన వేలాది అనుమతుల అవినీతి వెలుగు చూస్తుంది. ఎక్కడికైనా సంబంధిత అధికారులు విజిలెన్స్ అధికారులు వారి పదవీకాలంలో మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి చట్టపరచర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి రహదారుల ఇరువైపులా కబ్జాల గురైన మున్సిపల్ స్థలాలను తొలగించి వాహనదారులకు పాద చారురలకు స్థలం ఉండేలాగా మున్సిపల్ అధికారులు చర్ల చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## డ్రగ్స్ మూలాలను కూకటివేళ్లతో సహా పెకిలిస్తాం






**నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ముఖ్య భూమిక పోషిస్తాయి.**

**రాచకొండ కమిషనరేట్ సిపి జి.సుధీర్ బాబు**

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

డ్రగ్స్ రవాణాపై ఉక్కు పాదం మోపి డ్రగ్స్ మూలాలను కూకటి వేళ్లతో సహా పెకిలిస్తామని, డ్రగ్స్ తో సంబంధం ఉన్న ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాచకొండ కమిషనరేట్ సిపి జి. సుధీర్ బాబు హెచ్చరించారు. మంగళవారం మంచాల మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని 15 గ్రామాలలో ఏర్పాటుచేసిన 136 సీసీ కెమెరాలను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి సుధీర్ బాబు మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ముఖ్య భూమిక పోషిస్తాయని, వంద మంది పోలీసులు చేసే పనిని ఒక్క సీసీ కెమెరా చేస్తుందన్నారు, నేరం జరిగిన గంటల వ్యవధిలోని నేరస్తులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మారుమూల ప్రాంతం అయినప్పటికి మంచాల మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్దలు తమ బాధ్యతను గుర్తు ఎరిగి సమాజంలో నేను సైతం అన్నట్టుగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వారి బాధ్యతను గుర్తు ఎరిగి పోలీసులు ఇంకా డెడికేషన్ తో చేయాలని స్ఫూర్తినిచ్చారు.సీసీ కెమెరాల ఏర్పాటులో యువత భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డ్రగ్స్ పై రాచకొండ పోలీసులు కఠినంగా వ్యవహరించి ఉక్కు పాదం మోపుతామన్నారు. ప్రజలు డ్రగ్స్ పై ఏదైనా సమాచారం ఉంటే రాచకొండ పోలీస్ వాట్సాప్ నెంబర్ 8712662111 కు సమాచారం అందించాలన్నారు.రాచకొండ పరిధిలో రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్న ప్రదేశాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి వీటిని సాధ్యమైనంత వరకు తగ్గించడానికి ప్రణాళికలతో ముందుకు వెళ్తామని తెలిపారు.సైబర్ నేరాల గురించి యువత విద్యార్థులు ప్రజలు అందరు కూడా వీటిపై మంచి అవగాహన కలిగి ఉండి, సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం మంచాల, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లను ఆయన సందర్శించారు.

## రైతు బజార్ వద్ద ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కమలనగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు మంగళవారం ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కాలనీవాసులు ఎర్పాటు చేసుకున్న సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి కి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. అందులో బాగంగా రైతు బజార్ వద్ద ఉదయం మరియు సాయంత్రం వేళల్లో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.ట్రాఫిక్ సమస్యల నుంచి విముక్తి కలిగించాలని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అతి త్వరలోనే రైతు బజార్ దగ్గర వ్యాపారం చేసుకునే వారిని మరియు కాలనీ వాసులను పిలిపించి ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కాకుండా చూసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,మాజీ అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్,దీపావళి శ్రావణ్,సత్తిరెడ్డి,కాలనీ అధ్యక్షులు రాజ్ కిరణ్,జనరల్ సెక్రటరీ సుబ్బారావు,సభ్యులు టీ.వి.రావు,భారత్ సింగ్,జ్యోతి రెడ్డి,సత్యనారాయణ యాదవ్, గణేష్,అచ్యుత్ రామారావు,నాగమల్లేశ్వర రావు,సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
27-12-2023
3

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో కాలినడక

## శ్రీశైలం వెళ్లిన ఆర్టీసీ డ్రైవర్ వీర లింగయ్య

## రేవంత్ రెడ్డి, పొంగులేటి, తుమ్మల ల వీరాభిమాని వీర లింగయ్య



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు కావాలని,రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, కాలినడకతో శ్రీశైలం భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకుని తన మొక్కులు తీర్చుకున్నారు. మొక్కుకున్న ఆర్టీసీ డ్రైవర్ శ్రీ కాలసాని వీర లింగయ్య యాదవ్ తన కోరిక నెరవేరడంతో శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి కాలినడకన విజయవంతంగా వెళ్లి మొక్కు తీర్చుకున్న ఆర్టీసీ ఖమ్మం డిపో డ్రైవర్ శ్రీ కాలసాని వీర లింగయ్య యాదవ్ ను ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) డిపో, రీజియన్ కమిటీల ఆధ్వర్యంలో పూలదండలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సోమవారం సాయంత్రం ఖమ్మంలోని సిహెచ్ వి రామయ్య స్మారక భవనంలో గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజినల్ డిపో కమిటీల నాయకులు, కార్యకర్తలు వీర లింగయ్య యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రీజినల్ ప్రచార కార్యదర్శి తోకల బాబు ప్రసంగిస్తూ ఆర్టీసీ కార్మికులందరి ఆకాంక్షలు ప్రతిబింబించేలా వీర లింగయ్య యాదవ్ నూతన ప్రభుత్వం ఏర్పడాలని, ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలని మొక్కుకోవడం, అలాగే తన మొక్కును కూడా చాలా ధృడనిచ్చయంతో విజయవంతంగా పూర్తి చేసుకోవడం అభినందనీయం అన్నారు. వీర లింగయ్య యాదవ్ కోరుకున్న మొక్కు ఆర్టీసి కార్మికుల అందరి అభిప్రాయమన్నారు. నూతన ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సన్మాన గ్రహీత వీర లింగయ్య యాదవ్ ప్రసంగిస్తూ,ఆర్టీసీ కార్మికుడిగా నూతన ప్రభుత్వం ఏర్పాటుతో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించబడాలని మొక్కు తీర్చుకున్న నన్ను అభినందించిన ఆర్టీసీ ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీలో 2014 కు పూర్వం ఉన్న పని పరిస్థితులు ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నానని,ఈ రాష్ట్రంలో ప్రభుత్వం మారి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని బలంగా భావించానన్నారు. అదేవిధంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె సందర్భంలో రేవంత్ రెడ్డి సమ్మె చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు బాసటగా నిలిచారని మరీ ముఖ్యంగా ఛలో ట్యాంకుబండ్ సన్నివేశంలో రేవంత్ రెడ్డి గారి సాహసం తనకు గుర్తుండిపోయేలా చేసిందన్నారు.నూతన ప్రభుత్వ ఏర్పాటుతో ఆర్టీసీ కార్మికులకు మంచి రోజులు రానున్నాయని, తన ఆకాంక్షను తెలియజేస్తూ తను మొక్కుకున్న మొక్కుని తీర్చుకున్నారని తెలిపారు. కార్యక్రమ అధ్యక్షులు ఖమ్మం డిపో కార్యదర్శి గుండు మాధవరావు ప్రసంగిస్తూ ఖమ్మం అర్బన్ మండలం వి వెంకటయ్య పాలెం గ్రామానికి చెందిన కాలసాని వీర లింగయ్య యాదవ్ పట్టుదలతో తన మొక్కును తీర్చుకోవడం అభినందనీయమన్నారు. ఒక సాధారణ ఆర్టీసీ కార్మికుడు ప్రభుత్వ మార్పు జరగాలి, ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలని కోరుకోవడం అంటే అది ఆర్టీసీ కార్మికులందరి అభిప్రాయంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. శ్రీ వీర లింగయ్య యాదవ్ ఏదైతే తాను ఆకాంక్షను వ్యక్తం చేస్తూ శ్రీశైలం మల్లికార్జున స్వామికి మొక్కుకున్నారో, నూతన ప్రభుత్వం ఏర్పాటుతో తన మొక్కును కూడా కాలినడకన శ్రీశైలం వెళ్లితీర్చుకోవడం అభినందనీయం మరియు స్ఫూర్తిదాయకమన్నారు. వీర లింగయ్య యాదవ్ ముక్కు తీర్చుకోవడానికి సహకరించిన కుటుంబ సభ్యులైన భార్య నాగమణి, కుమారుడు అన్వేష్ కుమార్ లకు కూడా అభినందనలు తెలిపారు. అత్యంత దీక్షతో తన మొక్కు తీర్చుకున్న వీర లింగయ్య యాదవ్ ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడ్డ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు, గుగ్గిళ్ళ రోశయ్య, మిర్యాల వెంకటేశ్వర్లు, నెల్లూరి భాస్కర్, బుగ్గవీటి లింగమూర్తి, డి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా వీర్ బాల దివస్ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

వీర్ బాలదివస్ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో బోధన్ గురుద్వార్ సందర్శించి దర్శించుకొని,గురు కీర్తనలను వినడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి అసెంబ్లీ కోకన్వీనర్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మం కోసం దేశం కోసం పుట్టినటువంటి సిక్కు మతస్థుల పదవ గురువు శ్రీ గురు గోవింద్ సింగ్ మహారాజు వంశం మొత్తం కూడా హిందూ ధర్మం కోసం పాలకులతో పోరాడుతూ ఈ డిసెంబర్ నెలలోని 21 తేదీ నుండి 27వ తేదీ వరకు తన కుటుంబంలోని అందరు సభ్యులను కోల్పోవడం జరిగిందని, తమ పెద్ద కుమారులైనటువంటి బాబా అజిత్ సింగ్ లు గురుద్వారా చంకౌర్ సాహిబ్ వద్ద మొగల్ సైన్యంతోని పోరాడుతూ తమ ప్రాణాలను సనాతన హిందూ ధర్మం కోసం త్యాగం చేయడం జరిగిందని, అదేవిధంగా మరో ఇద్దరు చిన్న కుమారులు అయినటువంటి బాబా జోరవర్ సింగ్, ఫతే సింగ్ లు మొగల్ చక్రవర్తి చేతిలో సజీవంగా సమాధి చేయబడ్డారని, ఈ దుర్మార్గపు దురాక్ర మణదారుల చేతిలో గురు గోవింద్ సింగ్ కుటుంబంలోని 17,13,9,4 సంవత్సర చిన్న వయసు కలిగిన నలుగురు కుమారులతో పాటు యావత్ కుటుంబాన్ని ఈ దేశం కోసం త్యాగం చేయడానికి స్మరించుకుంటూ భారతీయ జనతా పార్టీ గురుద్వారాల సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోస్రా ఉపసర్పంచ్ సుదర్శన్ గౌడ్,జిల్లా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా నాయకులు రాజసింగ్,కొమిరె సాయిలు, యోగి, శ్రీనివాస్, శ్రీకాంత్, తదితరులు, పాల్గొన్నారు .

## హనుమాన్ విగ్రహ పూజలో కామారెడ్డి ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - రామాయంపే మెదక్

మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో హనుమాన్ విగ్రహం ఊరేగుంపు కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మంగళవారం పాల్గొన్నారు. స్థానిక కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయం నుండి మండల కేంద్రంలో ఊరేగింపు నిర్వహించరు. ఈ కార్యక్రమలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చార్మినార్ జోన్లో మెదక్ జిల్లాను కలపాలనీ ఏబివిపి డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్

చార్మినార్ జోన్ పరిదిలో మెదక్ జిల్లా ను కలపాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ కు ఏబివిపి నాయకులు మంగళవారం వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమం లో ఏబివిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, వర్కింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు శశికాంత్, ఉదయ్, ప్రశాంత్, సుదిక్, తదితరులు పలుగొన్నారు.

## బీరప్ప పండుగ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎండాల లక్ష్మీనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలో ప్రముఖ దేవస్థానమైన బీరప్ప పండుగ మహోత్సవంలో మాజీ శాసన సభ్యులు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు యాదవ్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్, బిజెపి ఓబిసి మోర్చా నాయకులు సాయిబాబా, రాము, శక్తి కేంద్రం ఇంచార్జ్ . శ్రీను, ప్రవీణ్ యాదవ్ .కొమ్ము దనుజయ్, సాయికుమార్, సాయిలు, తదితరులు, పాల్గొనడం జరిగింది.


## ఏబీవీపీ ఎస్ఎఫ్డి జిల్లా కన్వీనర్గా గూడెం శ్రీకాంత్ నియామకం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూర్ విభాగ్ భైటక్లో ఏబీవీపీ జిల్లా ఎస్ఎఫ్డికన్వీనర్ గా మంగళ వారం రాష్ట్ర సంఘటన మంత్రి కర్ణకర్ నియమించిన ట్లుగా గూడెం శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాధ్యత ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో బాన్సువాడ నగరంలో విద్యార్థి ఉద్యమాలు చేసి విద్యారంగ సమస్యలపై పరిష్కారం కోసం పని చేస్తానని అన్నారు. గూడెం శ్రీకాంత్ గతంలో బాన్సువాడ నగర కార్యదర్శి గా పని చేశారు. ఆయన నియమకం పట్ల సంఘ్ పరివార్ సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ సిపిఐ పార్టీ కార్యాలయం ముందు మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ జెండాను ఆ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి దుబాస్ రాములు ఎగురవేశారు.అనంతరం జరిగిన సమావేశం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925. డిసెంబర్ 26. న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ లో ఆవిర్భవించిందని ఆయన తెలిపారు. ఆనాడు స్వాతంత్రం కొరకు, భారతదేశ సమగ్రత కొరకు కార్మికులు, కర్షకులు తాడిత పీడిత ప్రజల కొరకు అనేక ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర సిపిఐది అని ఆయన తెలిపారు. తెల్ల దొరలకు వ్యతిరేకంగా బ్రిటిష్ వారిని ఎదిరించిందని, అప్పటి హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నిజాం నవాబు రజాకార్లకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటాలు నిర్వహించిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పరిపాలన నిర్వహించిన పార్టీకి ప్రజలుతగిన బుద్ధి చెప్పారని ఆయన తెలిపారు. సిపిఐ పార్టీ అభివృద్ధి కొరకు పార్టీ కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు సభ్యులు పార్టీ శ్రేయస్సు కొరకు పాటుపడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విట్టల్, రాములు, ఆంజనేయులు, కాశీరాం, పోచవ్వ, లక్ష్మణ్, తదితరులు, పాల్గొన్నారు.

## వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో రిజర్వేషన్లు మారబోతున్నాయా...?

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

అసెంబ్లీ ఎన్నికలు అయిన తర్వాత ఇంకొద్ది నెలలోనే సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి, అయితే వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో రిజర్వేషన్లు గతంలో ఉన్నట్లు ఉండవని రిజర్వేషన్లు ఊహించని విధంగా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు కొందరు రాజకీయ మేధావులు చెబుతున్నారు. ముందస్తుగానే సర్పంచ్ అభ్యర్థులుగా నిర్ణయించుకున్న వారు సైతం రిజర్వేషన్లను దృష్టిలో పెట్టుకుని ఆలోచనలో పడ్డారట. ఇప్పటినుండి సర్పంచ్ గా పోటీ చేసేవారు అంత చూరుకుగా కనబడటం లేదు దానికి మూల కారణం రిజర్వేషన్లు మార్పులు జరిగే అవకాశాలు ఉన్నాయని. ఎంపీ ఎన్నికల తర్వాత మే నెలలో సర్పంచ్ ఎన్నికలు జరగొచ్చు. జనవరి 31 లోగా సర్పంచుల గా ఉన్నవారి ఐదు సంవత్సరాల సమయం పూర్తవుతుందట. మరి మూడు నాలుగు నెలలే సర్పంచ్ ఎన్నికలకు సమయం ఉన్నప్పటికీ సర్పంచ్ రేసులో ఉన్న అభ్యర్థులు ఏ విధంగా పనిచేస్తున్నారో ఆలోచన చేయాలి ఎవరు కూడా ప్రజల్లో ఎక్కువగా ఉండటం లేదని రిజర్వేషన్లు ఎవరికి వస్తాయో వాళ్లే రేపటి నాడు పని చేసుకుందామని ఆలోచనలో ఉన్నారట.

## ఆపరేషన్ నిమిత్తమై రక్తదానం చేసిన యువకుడు



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రి లో చికిత్స పొందు తున్న రాణి అనే మహిళకు అత్యవ సరంగా ఆపరేషన్ నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యు లు జిల్లా రక్త దాతల సేవాసమితి నిర్వా హకులను సంప్రదించారు. వారు అబ్దుల్ అహ్మద్ తెలిజే యడంతో వెంటనే వచ్చి రక్తం అందించారు. ప్రాణం కాపాడడంతో వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆనందాన్ని వక్తం చేశారు. ఫోన్ చేయగానే వెంటనే స్పందించి రక్త దానం చేసిన అబ్దుల్ అహ్మద్ కు జిల్లా రక్త ధాతల సేవా సమితి నిర్వ హకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెబిఎస్ బ్లడ్ సెంటర్ టెక్నీషియాన్లు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళకు రక్తదానం చేసిన యువకుడు



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

అపద సమయంలో సహాయం అంటే ఆమడ దూరం పోయే, జాలీ, దయ అనేది మరిచి స్వార్థంగా ఆలోచించే ఈ రోజుల్లో మానవత్వం చూపిస్తున్నారు వాళ్ళే కామారెడ్డి రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్.కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రయి వేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణీ లకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వహకులను సంప్ర దించారు. ఓన్నాజిపేట గ్రామానికి చెందిన పెద్ద గొల్ల సుదర్శన్ యాదవ్ సహకారంతో వారికి కావలసిన ఓ పాజిటివ్ రక్తం సకాలంలో అందజేసారు. ఫోన్ చేయగానే వెంటనే స్పందించి రక్తం ఇచ్చేందుకు ముందుకు వచ్చిన సుదర్శన్ యాదవ్ కు జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధి మ్యాన రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## బోర్లం గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు పాల్గొన్న సర్పంచ్ సరళ ఏఎంసి చైర్మన్ నెర్రె నర్సింలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్ల గ్రామంలో డిసెంబర్ 25 క్రిస్మస్ పర్వదిన క్రైస్తవులకు సర్పంచ్ కే. సరళ, బాన్సువాడ ఏఎంసి చైర్మన్ నెర్రె నర్సింలు కేక్ కట్ చేసి క్రిస్మస్ పర్వదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాస్టర్ సత్యం, మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు పట్లోళ్ల పర్వారెడ్డి, జోగోళ్ళ మోహన్, జగ్గా ఆనంద్ కుమార్, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు. క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపిన ఆర్పిఐ పార్టీ అధ్యక్షులు



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా ఆర్ పి ఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి ఆరిఫ్ బాబా కామారెడ్డి నియోజక వర్గంలోని ప్రజల కు కామారెడ్డి జిల్లా క్రైస్తవ సోదరి, సోదరులకు క్రిస్మస్ పండగ శు భాకాంక్షలు ఆర్ పి ఐ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి ఆరిఫ్ బాబా తెలిపారు. క్రిస్మస్ పండుగను చాలా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు.

TIMES OF VARTHA (28-12-23)ff_times of varha main (13-2).qxd 12/27/2023 5:19 AM Page 4



# మారుమూల ప్రాంతాల అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తా

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ(సీతక్క)**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్‌జిల్లా ప్రతినిధి



జిల్లాలోని మారుమూల ప్రాంతంలో ఉన్న వెనకబడిన మండలాలు కొత్తగూడ, గంగారం ల అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ(సీతక్క) అన్నారు.మంగళవారం మంత్రి కొత్త గూడ మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో నీళ్ల కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ , ఐ.టి.డి.ఏ. పీఓ అంకిత్ తో కలిసి 24 మందికి కల్యాణ లక్ష్మీ షాధి.ముబారక్ లబ్ధిదారులకు చెక్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ముందుగా ప్రజలందరికీ సభ ముఖంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.రెండు మండలాల్లో త్రాగునీటి కొరత అధికంగా ఉంటుందందున నిరంతరంగా పథకాలు పనిచేసే విధంగా అధికారులు దృష్టి సారించాలన్నారు అంగన్వాడి కేంద్ర భవనాలపై మాట్లాడుతూ మరమ్మత్తులు ఉంటే నిధులు మంజూరు చేస్తానని అన్ని వసతులు కల్పించాలన్నారు రాష్ట్రంలోని 14 వేల పోస్టులు ఖాళీలు ఉన్నట్లు తమ దృష్టిలో ఉందని త్వరలోనే భర్తీ చేస్తామని తెలియజేశారు అదేవిధంగా అంగన్వాడీల వేతనాల పెంపుకు కూడా చర్య తీసుకున్నామన్నారు అభివృద్ధి పనులలో నాణ్యత ఉండాలని అధికారులకు సూచించారు నిధులు మంజూరైన చోట త్వరితగతిన పనులు పనులు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రజలు బ్యాంక్ అదనపు బ్రాంచికి కోరినందున త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు ప్రజాపాలనను అంకిత భావంతో చేపట్టి విజయవంతం చేయాలన్నారు.తదనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంపై అధికారులకు అవగాహన పరిచామని , తాసిల్దార్లు ఎంపీడీవోలు 2 టీంలు గా ఏర్పడి పర్యటిస్తాయని ప్రతి రోజు 4 గ్రామాలు చొప్పున కవరేజ్ చేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడ మండలం ఆరు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు గ్రామ పంచాయతీలలో సమావేశాలు నిర్వహిస్తారని అట్టి కార్యక్రమాలను ఒకరోజు ముందుగానే గ్రామపంచాయతీలో ప్రదర్శింప చేస్తామన్నారు. ఈ కార్యక్రమం పై విస్తృత ప్రచారం చేపడతామని గ్రామ గ్రామాన దండోరా వేయిస్తామన్నారు.ప్రతి దరఖాస్తుకు రసీదు ఇస్తామని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అపోహలకు తావివ్వరాదన్నారు 28వ తేదీ నుండి జనవరి ఆరవ తేదీ వరకు 8 రోజులపాటు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి ప్రతి ఒక్కరి దగ్గర దరఖాస్తు స్వీకరిస్తామని తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఎర్రయ్య ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హేమలత ఇతర అధికారులు ఎంపీపీలు జడ్పిటిసిలు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గంలోని సాలూర మండల కేంద్రంలో అయ్యప్ప పడి పూజ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సాలూర సొసైటీ మాజీ చైర్మన్ శివకాంత్ పటేల్ ఆధ్వర్యంలో అర్చకులు ప్రవీణ్ మహారాజ్ వేద మంత్రోచ్ఛారణల నడుమ శివకాంత్ స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప స్వాములకు పంచామృతం, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. పుష్పార్చనలు నిర్వహించి ప్రత్యేక పూజలు, అష్టాదశ కలశ పూజలు నిర్వహించారు. 18మెట్లకు కర్పూర హారతులిచ్చి పడి పూజ చేశారు. పడిపూజలో అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి పాటలు పాడుతూ భజనలు, కీర్తనలు చేశారు. స్వామిశరణం అయ్యప్ప అంటూ స్వామి నామస్మరణతో ప్రాంతమంతా మారుమోగింది. ఈ సందర్భంగా 18 పడి స్వాములకు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం అయ్యప్ప స్వాములు, భక్తులకు పెద్ద ఎత్తున భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కేతన్ కుమార్, లోక లక్ష్మణ్, మధు, సంజీవ్ కుమార్, గంటే వీరేష్, వెంకటేష్, బండే గంగాధర్, రాజు, అన్నపూర్ణ, భక్తులు పాల్గొన్నారు.

## పెన్షన్ వచ్చేది ఎప్పుడు సారు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ నెలలో రావాల్సిన పెన్షన్ రాకపోవడంతో వృద్ధులు వికలాంగులు పరేషాన్ అవుతున్నారు. పెన్షన్ వస్తే ఎప్పుడు వస్తదనీ,ఎంతిస్తారని, పదేపదే ఆశతో వేచి చూస్తున్నారు. ఆ పెన్షన్ వాళ్లకు అత్యవసరం వచ్చిన పింఛన్ డబ్బులతోనే పెన్షన్ లబ్ధిదారులు ప్రతి నెల మెడికల్ నుండి మందులు, నిత్యవసర సరుకులు, మరియు ఇతర ఖర్చులు కోసం ఈ డబ్బులను వాడుకునేవారు. ఈసారి పెన్షన్ రాకపోవ్వడంతో పెన్షన్ లబ్ధిదారులు టెన్షన్ టెన్షన్ లో ఉన్నారు. మరి కొత్తగా వచ్చిన సర్కారు పెన్షన్ ఎప్పుడు ఇస్తారో చూడాలి మరి.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

క్రిస్మస్ సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని చర్చి, వర్ని మండల కేంద్రంలోని చర్చిలలో జరిగిన వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి, మాజీ శాసన సభాపతి, అసెంబ్లీ సీనియర్ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారంశ్రీనివాసరెడ్డి.ఈసందర్భంగా క్రిస్టియన్ సోదర ,సోదరీ మణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన పోచారం.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రైస్తవ పాస్టర్లు, క్రైస్తవ సోదర, సోదరీమణులు, తదితరులు,పాల్గొన్నారు.

## రక్తహీనతతో బాధపడుతున్న మహిళకు ఏబి పాజిటివ్ రక్తాన్ని అందజేసిన రిపోర్టర్



**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో రేఖ (22) మహిళ రక్తహీనతతో బాధపడుతుండడంతో వారికి కావలసిన ఏబి పాజిటివ్ రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించక పోవడంతో ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కు తెలియజేసారు. వెంటనే స్పంది ంచి కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి సహకారంతో ఏబి పాజిటివ్ రక్తాన్ని అందజేసారు. రక్తదానా నికి ముందుకు వచ్చిన శ్రీకాంత్ రెడ్డికి ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉ ప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేసారు. రక్తదానం పట్ల అపోహలు విడనాడాలని రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు. ఈ కేంద్రంలో కేబిఎస్ రక్తనిధి కేంద్రం టెక్నీషియన్లు జీవన్, సంపత్, వెంకటేశ్ లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్‌లు



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో 4 వ వార్డు కౌన్సిలర్ పిడుగు మమత సాయిబాబా, 29 వ వార్డు కౌన్సిలర్ అస్మా అమ్రిన్ అంజద్ సోమవారం మాజి మంత్రి షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కౌన్సిలర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన ఆరు సంక్షేమ పథకాలు, రెండు గ్యారెంటీలు పూర్తి చేసి చేయబోయే నాలుగు గ్యారెంటీ లకు ఆకర్షితులమై తాము కాంగ్రెస్ పార్టీలో చేరమన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,కౌన్సిలర్లు మహమ్మద్ ఇసాక్ షేరు,చాట్ల వంశీ, అంజద్, ఐరనీ సందీప్, పిడుగు సాయిబాబా, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు చిదర సాయిలు మాట్లాడుతూ అధికారం వస్తుంది, పోతుంది పార్టీలు వస్తాయి, పోతాయి, కానీ ఈ దేశం ఎప్పటికీ నిలిచే ఉంటుంది, మేము అధికారాన్ని మాత్రమే వదిలేస్తున్నాము, అంతేకానీ మాకున్న బాధ్యతని కాదు అని ప్రధానిగా అవిశ్వాసం సందర్భంగా అటల్ బిహారీ వాజ్పేయి ఆనాటి పార్లమెంట్లో ప్రసంగించారు అని గుర్తు చేశారు. మేము ఎన్నికల్లో ఓడిపోయిన మా జీవితం ఈ దేశ సేవకే హితోపదేశం చేసిన అంశాన్ని నేడు ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త ఆయన జన్మదినం సందర్భంగా ఆదర్శంగా తీసుకొని బిజెపి పార్టీ ఎదుగుదలకు తమ వంతు సహాయశక్తుల కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాడు ఇలాంటి మహనీయుల ఎనలేని కృషి వల్లే నేడు భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీకి అవతరించి నేడు భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మోడీ నాయకత్వంలు ముందుకు సాగుతుందని, ఈ ప్రపంచానికి దిశ నిర్దేశం చేస్తూ విశ్వ విజేతగా ఒడి ఒడిగా అడుగులు ముందుకు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పయ్యావుల శంకర్ గౌడ్, నాయకులు ముత్యాల సాయిబాబా, కొండని గంగారాం (వాజ్పేయి) చీకట్ల రాజు, కాల్వ శ్యామ్, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ లో ఘనంగా శ్రీరామల దీవెన అక్షింతల శోభాయాత్ర మహోత్సవం.....



టైమ్స్ ఆఫ్ వార్త ం- బాన్సువాడ:

బాన్సువాడ శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీరాముల వారి దీవెన అక్షింతల శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ మినీ స్టేడియం నుండి శ్రీరామ మందిరం వరకు శోభాయాత్ర ఘనంగా కొనసాగింది. శ్రీరాముల వారి ఊరేగింపు విగ్రహం తోపాటు శ్రీరాముని డీజే ఆట పాటలతో భక్తులు నృత్యాలు చేస్తూ శోభాయాత్రలో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. అయ్యప్ప మాల ధరించిన స్వాములు అక్షింతల బిందెలను తలపై పెట్టుకుని, శ్రీరాముని జెండాలను చేతబట్టి, మహిళలు మంగళ హారతులతో ముందుకు నడవగా హిందూ సంఘాల ప్రతినిధులు, యువకులు, హిందూ బంధువులందరూ పార్టీలకతీతంగా భారీ సంఖ్యలో హాజరై శ్రీరాముని కృపకు పాత్రులయ్యారు. బాన్సువాడ పట్టణంలోని ప్రధాన రహదారి టపాసుల మోతలతో, శ్రీరాముని డీజే పాటలతో, కాషాయం జెండాలతో కాషాయవనంగా మారింది. ఈ సందర్భంగా బాన్సువాడ శ్రీ రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ప్రతినిధి కర్ణం రాములు మాట్లాడుతూ శ్రీ రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అయోధ్యలో శ్రీ రాముని భవ్య మందిర నిర్మాణం, విగ్రహ ప్రాణ ప్రతిష్ట జనవరి 22న జరుగుతున్న సందర్భంగా, అయోధ్య నుండి శ్రీరాముల వారి అక్షింత లో బాన్సువాడకు రావడం జరిగిందన్నారు. ఈ అక్షింతలను శ్రీరామ మందిరంలో భద్రపరుస్తామని, జనవరి ఒకటి నుండి 14 వరకు ఇంటింటికి తిరిగి భక్తులకు అందజేస్తామని తెలిపారు. అధిక సంఖ్యలో హిందూ బంధువులు హాజరై శుభరాత్రి విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు, తెలిపారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు, అన్ని మాల ధారణ గురుస్వాములు, హిందూ ఐక్య సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు, హిందూ బంధువులు, సాంగ్ పరివార్ సంస్థల ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు..

## బాన్సువాడలో ఘనంగా శ్రీ దత్తాత్రేయ జయంతి మహోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త ం బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని పెద్ద హనుమాన్ మందిర్ ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఆలయం ఆవరణలోని దత్తాత్రేయ మందిరంలో శ్రీ దత్తాత్రేయ జయంతి వేడుకల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు పంచా మృతాభిషేకం, పుణ్యా వచనం, గణపతి హెూమం, గురు చరిత్ర పారాయణం, లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. భక్తుడు గురజాల సరళ రమేష్ చారి దంపతుల ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని దత్తాత్రేయ స్వామి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్య క్రమంలోపెద్ద హనుమాన్ మందిరం ఆలయ కమిటీ అధ్యక్షుడు కల్లేటి వెంకటరమణ, ప్రతినిధులు నార్ల ఉదయ్ కుమార్ గుప్తా, తోపాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, మాత స్వాములు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో క్రిస్మస్ వేడుకలు....



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంతో పాటు ఏఆర్పి క్యాంప్, జానకంపేట్, పోచారం,ఎమ్మెస్సీ ఫారం,వడ్డేపల్లి,అంబం గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని బేతానియా ఫెలోషిప్ చర్చితో పాటు ఆయా గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.చర్చిలను ప్రత్యేకంగా అలంకరించారు.ఏసుక్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా క్రిస్మస్ వేడుకలను సోమవారం క్రైస్తవ సోదరీ సోదరీ మణులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు ఏసు క్రీస్తును స్తుతిస్తూ భజనలు చేశారు.ఈ మేరకు చర్చి పాస్టర్ తిమోతి రాజు బైబిల్ లో ఉన్న క్రీస్తు జన్మ విశేషాలను భక్తులకు వివరించారు.యేసు క్రీస్తు మహిమలను వారికి తెలియజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో పాడి పంటలు బాగుండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చినట్లు ఆయన పేర్కొన్నారు.క్రిస్మస్ పండగ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లోని చర్చ్ లకు వెళ్లి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## నేడే బాన్సువాడ అయ్యప్ప స్వాముల మహా మండల పూజ మహోత్సవం.. ప్రముఖుల రాక

టైమ్స్ ఆఫ్ వార్త ం- బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అయ్యప్ప దీక్ష స్వాముల సామూహిక మహా మండల పూజ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయం సత్యవాణి, కేదారేశ్వర ప్రధాన పూజారి శివలింగ స్వామీజీ, గుడిమెట్ మహాదేవ మహారాజ్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిలు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం నుండి రాత్రి 12 గంటల వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం మా అన్నదాన ప్రసాద వితరణ,అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు, మహా మండల పూజ, ప్రముఖులచే ఆధ్యాత్మిక ప్రసంగాలు, భజన భక్తి గీతాల తో తోపాటు నారికేల గురు స్వాములకు సన్మానం, ప్రముఖులకు, దాతలకు సన్మానం, లాంటి కార్యక్రమాలతో పాటు అల్పాహారం వితరణ, ఉంటుందని పేర్కొన్నారు. అయ్యప్ప మహా మండల పూజకు అవసరమగు ఏర్పాట్లు పూర్తి అయినట్లుఆయన పేర్కొన్నారు. బాన్సువాడ పట్టణంలోని మతాస్వాములు, భక్తులు, హిందూ బంధువులందరూ సకాలంలో భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 27-12-2023



# ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా ఆరు గ్యారంటీలు అమలు

# ప్రజా పాలన నిర్వహణ ప్రణాళిక రూపొందించాలి

### అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి

### ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రజాపాలనపై సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజా పాలన అనే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేస్తూ, ఆరు గ్యారంటీల అమలులో భాగంగా క్షేత్రస్థాయిలో దరఖాస్తుల స్వీకరణకై ప్రభుత్వం ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు అమలు చేయనున్న ప్రజా పాలన కార్యక్రమంపై నిజామాబాద్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల జిల్లా స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజా పాలన కార్యక్రమం అమలు తీరుపై ఉభయ జిల్లాల అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దశాబ్దాల పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది తమ సమస్యలు పరిష్కారం అవుతాయని, కష్టాలు తీరుతాయని ఎంతో ఆశతో ఉన్నారని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అను గుణంగా వారి సమస్యలను తీర్చి, బడుగు, బలహీన వర్గాల ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని రూపొందించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని నిర్ణయించిందన్నారు. అధికారులు ఏదో మొక్కుబడిగా కాకుండా జవాబుదారీతనంతో అత్యంత పారదర్శకంగా క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని హితవు పలికారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరించి, ఆ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతీ పేదవాడికి తప్పనిసరి న్యాయం జరగాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా అధికారులు అంకిత భావంతో పని చేయాలన్నారు. ఆరు గ్యారంటీలకు సంబంధించి అర్హులైన ఏ ఒక్కరు కూడా తప్పిపోకుండా చూడాలని, ప్రజా పాలన కార్యక్రమం గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ప్రజలందరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, అవగాహన కల్పించేలా ప్రజాప్రతినిధులు, మీడియా, సోషల్ మీడియాలో యువత కూడా తమవంతు చొరవ చూపాలన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఎటువంటి ఫిర్యాదులు, అవకత వకలకు తావు లేకుండా ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సంపూర్ణ సమాచారాన్ని సేకరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని, తద్వారా అర్హులకు సంక్షేమ ఫలాలు అందుతాయని మంత్రి జూపల్లి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలు, యువత ఇలా అన్ని వర్గాల వారికి మేలు చేకూర్చడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజాపాలన కార్యక్రమంలో తొక్కిసలాటలు, రద్దీ వంటి వాటికి ఆస్కారం లేకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ, ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ కూడా సంపూర్ణ భాగస్వామ్యం అయి ప్రజా పాలన కార్యక్రమాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సానుకూల దృక్పథంతో ప్రజలను సంతృప్తిపరిచే రీతిలో ఈ కార్యక్రమం కొనసాగాలన్నారు. ఈ సందర్భంగా ప్రజా పాలన అమలు కోసం చేపట్టిన చర్యల గురించి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి. యాదిరెడ్డి, మనూ చౌదరిలు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు కే. ఆర్. సురేష్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, నిజామాబాద్ జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, నిజామాబాద్ నగర మేయర్ నీతూ కిరణ్, ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, ఆర్. భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, వెంకట రమణా రెడ్డి, కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ, నిజామాబాద్ అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి. యాదిరెడ్డి, కామారెడ్డి అదనపు కలెక్టర్ మనూ చౌదరి, నిజామాబాద్ నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఉభయ జిల్లాలకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎడపల్లి లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీహయాంలో ఈతొమ్మిదేళ్లలో భారత్ ఎంతో అభివృద్ధి చెందిందని పలువురు బీజేపీ నాయకులు అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంతో పాటు దుబ్బాతండా గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రోన్ ద్వారా ఎరువుల స్ప్రే పై ప్రత్యక్షంగా చూపించారు. తొమ్మిదేళ్లలో ప్రతి గ్రామంలో రోడ్లు, మరుగు దొడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించామన్నారు. కోవిడ్ సమయంలో దేశంలో 80 కోట్ల మందికి నెలకు ఐదు కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ. 5లక్షల వరకు ఆరోగ్య సంరక్షణ పథకం అమలు చేశామన్నారు. అర్హులై కేంద్ర పథకాలు అందని వారిని ఈ యాత్ర ద్వారా గుర్తించి లబ్ధి చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు వికసిత్ భారత్ పోస్టర్లను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోపాల కృష్ణ, సర్పంచ్ ఆకుల మాదవి, విద్యుత్ శాఖ ఏఈ ప్రసాద్ రెడ్డి, ఫ్యాక్ట్ కంపెనికి చెందిన నిర్మల, ఎంపిఓ సుభాష్ చంద్ర బోస్, ఏపీఓ శ్రీవాణి, కెనరాబ్యాంక్ సిబ్బంది సునీల్, ఎడపల్లి ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, సెక్రటరీ రాజేశ్వర్, బీజేపీ నాయకులు మల్లెపూలశ్రీనివాస్, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, వైద్య, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## హత్యకు గురైనవారి ఆత్మలకు శాంతి కలగాలని కొవ్వత్తులతో ర్యాలీ




టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

ఆస్తి కోసం ఒకే కుటుంబనికి చెందిన, ఆరుగురి హత్యల సంఘటనతో రాష్ట్రం ఉలిక్కిపడింది. మాక్లూర్ కేంద్రానికి చెందిన పూనప్రసాద్ ను, అతని కుటుంబ సభ్యులను, ఆస్తికోసం స్నేహితుని ముసుగులో, మేడిద ప్రశాంత్ అనే హంతకుడు ఆరుగురుని వేరే వేరేచోట, ఒకరికి గురించి ఒకరికి తెలయ కుండా, అతిక్రూరంగా హత్యచేశాడు. హత్యకు గురైన ఆరుగురు ఆత్మకు శాంతి చేకూరాలని మాక్లూర్ ప్రజలు, వివిధయువ జనసంఘాల యుకులు, మరణించిన పూణే ప్రసాద్ ఇంటి నుండి మాక్లూర్ బస్ స్టాండ్ చౌరస్తా శుభాష్ వరకు కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భముగా మాక్లూర్ ప్రజలు, యువకులు మాట్లాడుతూ, హంతకుడు మేడిద ప్రసాధ్ ను నడి రోడ్డుపై ఊరి తీయాలని అన్నారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు నగరం లోని చర్చిలో అర్బన్ శాసనసభ్యులు దన్పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొని క్రిస్టియన్ సోదర, సోదరిమనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అన్ని వర్గాలకు అన్ని మతాలకు సమానంగా చూస్తుందన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం సెక్యులర్ పార్టీ అన్నారు. కరోనా సమయంలో అన్ని వర్గాల ప్రజలకు ఉచిత వాక్సిన్ ఇవ్వడం జరిగింది అన్నారు. నగరన్ని అందరం కలసి కట్టుగా అభివృద్ధి చేసుకుందాం అన్నారు దేశం లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టె పథకంలో అన్ని వర్గాల కు సమా న్యాయం జరుగుతుంది అన్నారు. జన్ ధన్ పథకం నుంచి మొదలు పెడితే ఆయుష్మాన్ భారత్ పథకం వరకు ప్రతి పథకం అన్ని వర్గాల ప్రజలకు అందుతుంది అన్నారు. నాతో ఎటువంటి సహాయ సహకారం అవసరం ఉన్న మీకు అండగా ఉంటాను అని అన్నారు. ఇందులో భాగంగా స్థానిక చర్చ్ ఫాదర్ రెవరెండ్ జార్జ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ న్యాలం రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, చర్చి కమిటీ సభ్యులు సుధీర్ ప్రకాష్ రావు, జయప్రసాద్, పవన్ కుమార్, ప్రసన్నకుమార్, జయనంద్ ప్రీస్లీ, సంజీవ్ జార్జ్, పాల్ విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి సమక్షంలో మాక్లూర్ ఎంపిటిసిలు కాంగ్రెస్‌లోకి చేరికలు



టైమ్స్ అఫ్ వార్త - మాక్లూర్

తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి, పర్యటనలో భాగంగా మాక్లూర్ మండలానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ గడ్డం గంగారెడ్డి(బీజేపీ ),గోవూరి ఒడ్డెన్న (ఎంపిటిసి మదనపల్లి బీజేపీ ), కాల గడ్డ దేవన్న ఎంపిటిసి డికంపల్లి,బిఆర్ఎస్), బేకరీ సత్యమ్మ రవి (ఎంపిటిసి గొట్టుముక్కుల బీజేపీ , కేతవత్ రామ చందర్ ఎస్టీ సెల్ నాయకులు బీజేపీ, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి మంత్రి జూపల్లి కృష్ణారావు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసీసీ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షుడు ఏనగంటి గంగాధర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మాక్లూర్ మండల అధ్యక్షులు రవి ప్రకాష్, మాక్లూర్ మాజీ సొసైటీ ప్రెసిడెంట్ దయాకర్ రావు, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ లచ్చ రెడ్డి,మాజీ సర్పంచ్ రాజేందర్ (రాజు), విట్టల్, భరత్,నవీన్,ఆరిఫ్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు..

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి






ప్రధాన మంత్రి నరేంద్ర మోదీహయాంలో ఈతొమ్మిదేళ్లలో భారత్ ఎంతో అభివృద్ధి చెందిందని పలువురు బీజేపీ నాయకులు అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని ఏ ఆర్పీ క్యాంప్,బ్రాహ్మణ్ పల్లి,గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డ్రోన్ ద్వారా ఎరువుల స్ప్రే పై ప్రత్యక్షంగా చూపించారు. తొమ్మిదేళ్లలో ప్రతిగ్రామంలో రోడ్లు,మరుగుదొడ్లు,విద్యుత్ సౌకర్యాలు కల్పించామన్నారు. కోవిడ్ సమయంలో దేశంలో 80 కోట్ల మందికి నెలకు ఐదుకిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ. 5లక్షల వరకు ఆరోగ్య సంరక్షణ పథకంఅమలు చేశామన్నారు. అర్హులై కేంద్ర పథకాలు అందని వారిని ఈయాత్ర ద్వారా గుర్తించి లబ్ధి చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఈమేరకు వికసిత్ భారత్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ వేణుగోపాల్, ఎంపిఓ సుభాష్ చంద్రబోస్, వ్యవసాయ అధికారి సిద్ధిరమేశ్వర్, ఫ్యాక్ట్ కంపెనికి చెందిన నిర్మల, సెక్రటరీ రమేష్, వైద్య సిబ్బంది, బీజేపీ నాయకులు నర్సింలు, వెంకటేష్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## జూపల్లి కృష్ణారావుకు స్వాగతం పలికిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాకు ఇన్చార్జిగా నియమింపబడిన తర్వాత మొదటిసారి నిజామాబాద్ కు వచ్చిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి మొహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు తహెర్ బిన్ హం దన్, పిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, బాల్కొండ ఇంఛార్జి సునీల్ రెడ్డి, బాన్సువాడ ఇంఛార్జి రవీందర్ రెడ్డి, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వేణు రాజ్, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు.

## క్రిస్మస్ సందర్భంగా మాజీ మంత్రికి సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

క్రిస్మస్ సందర్భంగా సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు సిద్దిపేట సి ఎస్ఐ చర్చి క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థ నలో పాల్గొని చర్చి గురు వుల ద్వారా ప్రత్యేక ప్రార్థ నలు ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా సిద్దిపేట పాస్టర్ రేట్ కమిటీ సభ్యులు విజయ్ కుమార్ సాంసను ఫిలిప్స్ బి. సురేష్ కుమార్ మంత్రి వర్యులు ఘనంగా సన్మానించడం జరిగింది..

## గాంధీ చౌక్ వరప్రదాత షిరిడిసాయి మందిర్‌లో దత్త జయంతి వేడుకలు

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



ఖమ్మం గాంధీ చౌక్ త్రీ టౌన్ ప్రాంతంలో గల వరప్రదాత షిరిడిసాయి మందిర్ లో మార్గశిర పూర్ణిమ దత్త జయంతి సందర్భంగా 108 కళాశాలతో దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు,భజనలు మరియు నక్షత్ర పూర్వక దశావతార సహిత శ్రీ దత్తాత్రేయ హోమం,మహా పూర్ణాహుతి,కుంభప్రోక్షణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో సుమారు 1000 మంది దాకా భక్తులు పాల్గొని విజయవంతం చేశారు .దత్తాత్రేయుని పూజిస్తే గురుబలం కలుగుతుందని ఏ పనిని మొదలుపెట్టిన అది విజయవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావ, సెక్రెటరీ అర్వపల్లి నిరంజన్,కోశాధికారి కురివెళ్ల వెంకట జగన్ మోహన్ రావు మరియు భక్తమండలి బృందం,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

TIMES OF VARTHA (28-12-23)ff_times of varha main (13-2).qxd 12/27/2023 5:19 AM Page 6



# ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రజా పాలన కార్యక్రమం

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమ అమలుకు చర్యలు చేపట్టిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల అధికారులతో మంత్రులు ప్రజా పాలన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టనున్నట్లు అన్నారు. పేద ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా, ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందజేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. పథకాలు అమలుజేసే బాధ్యత అధికారులపై ఉ ందని అన్నారు. పేద వారినుండి వచ్చే ప్రతి దరఖాస్తుకు సానుకూలంగా స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలని, పరిధికి మించితే మంత్రుల దృష్టికి తేవాలని అన్నారు. గత పదేండ్లలో రాష్ట్రంలో పేదవారికి ఇల్లు, రేషన్, ఆరోగ్యశ్రీ, ఉ ద్యోగాలు ఇవ్వలేక పోయామన్నారు. ప్రజా పాలనలో గ్రామ సభలు చేపట్టి, సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరించాలన్నారు. మహిళలకు ఫ్రీ బస్ ప్రయాణం ఎంతో మంది మహిళలకు తమ స్వంత అవసరాలకు ఎంతో ఉపయోగంగా ఉందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంచి అమలు చేస్తున్నాం అన్నారు. 100 రోజులలోపే హామీలన్ని అమలు చేస్తామన్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలో పేదలు, గిరిజనులు ఎక్కువగా ఉంటారని, బాధ్యతగా, సంయమనంతో, టీమ్ గా విధులు నిర్వర్తించాలని, అధికారులు 18 గంటలు కష్టపడాలని మంత్రి తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 6 గ్యారంటీలు, సంక్షేమ పథకాలు అమలుచేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యమని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగు లేనప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేస్తామన్నారు. ప్రజా పాలన పై అధికారులు స్పష్టత రావాలని, కార్యక్రమం బాగుగా జరిగిందనే కీర్తి పొందాలని అన్నారు. గ్రామ, మండల స్థాయిలో మంచిగా పనిచేస్తే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి అధికారులు రెండు కళ్ళని, ప్రభుత్వం పాలసీలు చేస్తే, అమలు బాధ్యత అధికారులదే నన్నారు. పథకాలు అర్హులకు అందినప్పుడే అధికారులకు తమ విధుల పట్ల సంతృప్తి కలుగుతుందని మంత్రి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు చేరువగా పాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి స్వీకారం చుట్టిందని, డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మునిసిపాలిటీ లోని ప్రతీ వార్డులలో సభ నిర్వహించి, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. గ్రామ సభల షెడ్యూల్ ముందస్తుగా తెలియజేయాలని, ప్రణాళికాబద్ధంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి 100 మందికి ఒక కౌంటర్, నీడ కొరకు షామియానా, త్రాగునీరు తదితర మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి ప్రజా పాలన సభ నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉ ండాలని అన్నారు. అధికారులు సమిష్టిగా కృషి చేస్తేనే మంచి ఫలితం ఉంటుందని, అధికారులు బాధ్యతగా తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు ఉదయం 8 గంటల నుండి మ. 12 గంటల వరకు, మ. 12 గంటల నుండి సా. 6 గంటల వరకు రెండు షిఫ్టుల్లో ప్రజా పాలన సభలు నిర్వహిస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 మండలాల్లో 481 గ్రామ పంచాయతీలు, 4 మునిసిపాలిటీల్లో 114 వార్డులు ఉన్నట్లు తెలిపారు. జనాభాకు అనుగుణంగా టీములు ఏర్పాటు చేసి, కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ డా. వినీత్ మాట్లాడుతూ ప్రజా పాలన సభలకు బందోబస్తు చేపట్టనున్నట్లు, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. సభలలో క్యూ ల నిర్వహణలో వయోవృద్ధులు, దివ్యాగులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 21 మండలాల్లో 589 గ్రామ పంచాయతీలు, 4 మునిసిపాలిటీల్లో 125 వార్డులు ఉన్నట్లు తెలిపారు. 59 బృదాలు ఏర్పాటు చేసి, రోజుకు రెండు షిఫ్టుల్లో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, వార్డుల్లోని అన్ని కుటుంబాలని కవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఖమ్మం జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, భద్రాచలం ఐటిడిఎ పిఓ ప్రతీక్ జైన్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్లు డా. రాంబాబు, మధుసూదన్ రాజు, ఉమ్మడి జిల్లా వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ తగిలి బాలుడు మృతి




టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లాలోని శివ్వంపేట మండలం లోజగ్యా తండా పంచాయితీ పరిదిలోని భోజ్యతండాలో ట్రాక్టర్ క్రింద పడి శ్రీదర్ బాలుడు వయసు నాలుగు మృతి చెందాడు. లంబాడీ రాజు ఇంటిముందు ఫోన్ లో మాట్లాడుతూ తన స్వంత ట్రాక్టర్ తో ముందుకు వస్తానంటూ రాజు కొడుకు నేను వస్తానంటూ పరుగెత్తుకుంటూ ట్రాక్టర్ దగ్గరికి వచ్చిన విషయాన్ని రాజు ఫోన్ లో మాట్లాడుకుంటూ గమనించక ముందుకూ వెళ్లారు. ట్రాక్టర్ యొక్క ముందు భాగం తగిలి వేంటనే మృతి చెందాడు.


## మండల నాయకులను సస్పెండ్ చేసిన జిల్లా అధిష్టానం

టైమ్స్ ఆఫ్ వార్త - రాజంపేట




రాంజంపేట మండల పట్టణ అద్యక్షులు కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు రంగ గంగాధర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు కటికె బాలకిషన్ ను జిల్లా పార్టీ అధిష్టానం మేరకు ఎన్నికల సమయంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహించినందున కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాదవరెడ్డి తెలిపారు

## దేవాలయాన్ని సందర్శించిన విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

మండల కేంద్రంలో గల చైతన్య పాఠశాల విద్యార్థులు సరస్వతి మాత ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువు తున్న విద్యార్థులు పలు వాహనాలలో సిద్దిపేట జిల్లా లోని వర్గల్ మండల కేంద్రంలో గల సరస్వతి మాత ఆలయానికి తరలి వెళ్లారు. అక్కడ అమ్మ వారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి పూ జలు నిర్వ హించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అమ్మవారి ఆశీర్వాదం తీసు కున్నారు. సర స్వతి తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ యాదవ్ అన్నారు.

## ప్రజాపాలనపై గ్రామ సభలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

ప్రజా పాలనపై ఈనెల 28 నుండి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి అనంతర రావు తెలిపారు. గ్రామాల వారిగా వచ్చేనెల 5 వరకు గ్రామ సభలో నిర్వహించి 6 గ్యారంటీ పథకాలను సంబంధించిన ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. ఆయా గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలకు ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు. ఆర్ గ్యారంటీ పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు.

## అయ్యప్ప మహా మండల పూజా కరపత్రాల పంపిణీ..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

అయ్యప్ప స్వామి మండల పూజ బుధవారం పురస్కరించుకొని మంగళవారం దీక్ష స్వాములు దుకాణం దుకాణం కు వెళ్లి కరపత్రాలు ఇచ్చి మండల పూజకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి రెడ్డి విట్టల్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం సాయంత్రం ఏడు గంటలకు కాలేజీ గ్రౌండ్ లో పెద్ద ఎత్తున అయ్యప్ప మండల పూజ పడిపూజ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయం సత్యవాణి, కేదార్నాథ్ ప్రధాన పూజారి శివలింగ మహాదేవ స్వామీజీ , గుడిమెట్ మహాదేవ మహారాజ్ హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు మల్లికార్జున్, రాజేశ్వర్ గౌడ్, దేవకి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ చదువుకు ఆర్థిక సాయం అందించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**మానవత్వం చాటుకున్న వెంకటేష్ గౌడ్...**

**కృతజ్ఞతలు తెలియ జేసిన లక్ష్మి దుర్గ...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తత్రయ కాలనీకి చెందిన లక్ష్మీ దుర్గ అనే అమ్మాయి చదువుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతూ కాలేజ్ ఫిజు కట్టలేని పరిస్థితుల్లో ఉందని స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శ్రీ షిరిడి సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆ అమ్మాయికి 15000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వాసుదేవరావు, వరలక్ష్మి తదితరులు ఉన్నారు....

## వంగవీటి మోహన రంగా 35వ వర్ధంతి..

**ఘన నివాళులర్పించిన గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు**

**అనంతరం అన్నదానం నిర్వహించిన జీవీఆర్..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా సమస్యల పోరాటానికై తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు, త్యాగ శీలి విజయవాడ తూర్పు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగవీటి మోహన రంగా 35 వ వర్ధంతి సందర్భంగా కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద గల ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు(జీవీఆర్ )...

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న 6పథకాలు ప్రజలకు అందేలా చూస్తాం..

**శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటా,**

**ప్రతి ఓటర్ ని కలుస్తా,ప్రతి బస్తి అభివృద్ధికి కృషి చేస్తా..**

**వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఒక సైనికుడిలాగా పని చేస్తూ ముందుకు సాగుతారని తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.. అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ బస్తీలో ప్రతి ఇంటి గడప వద్దకే వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు,అక్కడిక్కడే సంబంధిత అధికారులకు సమస్యను తెలియచేసారు వి.జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాస్వామ్యం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో బడుగు బలహీన వర్గాలకు సమగ్ర న్యాయం చేసేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, సీనియర్ నాయకులు సాంబశివరావు,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,గోపాల్,ప్రభాకర్, శశి, రవి, సంగమేష్, వెంకటేష్,రాజు,ప్రదీప్,అగ్రవాసు,మురళి గౌడ్, రెహ్మాన్, కన్నా, పండు, మహిళలు శిరీష సత్తుర్,స్వరూప,అంజలి తదితరులు పాల్గొన్నారు..

## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

మంచాల మండలం తాళ్లపల్లి గూడెంకు చెందిన కుకుడాల వెంకటేశ్వర రెడ్డి మంగళవారం శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి విచ్చేసి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పెండింగ్ చలాన్లపై భారీ డిస్కౌంట్...

**డిసెంబర్ 26వ తేదీ నుంచి 2024 జనవరి 10వరకు ఈ అవకాశం..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల రాయితి పై తెలంగాణ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఏ వాహనానికి ఎంత తగ్గింపు అంటే..! ఆర్టీసీ బస్సులు, తోపుడు బండ్లపై 90 శాతం, టూవీలర్స్ పై 80 శాతం రాయితీ ప్రకటించిన ప్రభుత్వం ఆటోలు, ఫోర్ వీలర్పై 60 శాతం, భారీ వాహనాలపై 50 శాతం తగ్గింపు.. వాహనదారులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ చలాన్లపై భారీగా డిస్కౌంట్ ని ప్రకటించింది. బి2 కోట్లకు పైగా పెండింగ్ చలాన్లు ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం రాయితీ కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ బస్సులు, తోపుడు బండ్లపై 90 శాతం రాయితీబీ టూ వీలర్నై 80 శాతంబీ ఆటోలు, ఫోర్ వీలర్పై 60 శాతంబీ భారీ వాహనాలపై 50 శాతం రాయితీ లేదా తగ్గింపును ఇచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 26వ తేదీ నుంచి 2024 జనవరి 10వ తేదీ వరకు వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. 2022 మార్చి 31 నాటికి రాష్ట్రంలో 2.4 కోట్ల చలాన్లు పెండింగ్లో ఉన్నాయి. వీటిని తగ్గించుకోవడానికి గత ఏడాది ప్రత్యేక రాయితీ ప్రకటించారు. దీనికి అనూహ్య స్పందన వచ్చింది. 45 రోజుల వ్యవధిలో రూ.300 కోట్ల వరకు వసూలు అయ్యాయి. దాదాపు 65 శాతం చలాన్లు చెల్లించారు. అయితే ఆ తర్వాత మళ్లీ పెండింగ్ చలాన్లు పెరిగిపోతున్నాయి. గత నెలాఖరున చలాన్ల సంఖ్య మళ్లీ 2 కోట్లను దాటింది. దీంతో ప్రభుత్వం మరోసారి రాయితీని ప్రకటించింది..

# రాణాకలాన్‌లో ఘనంగా దత్త జయంతి వేడుకలు







టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ గ్రామంలోని మాణిక్ ప్రభుమఠంలో దత్తాత్రేయ జయంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.గత 136 సంవత్సరాల క్రితం నిర్మించిన మఠంలో ప్రతి సంవత్సరం పౌర్ణమికి ఒకరోజు ముందు దత్త జయంతి నిర్వహించడం ఆనవాయితీ.136 సంవత్సరాల క్రితం సాయిని నరసింహులు అనే వ్యక్తి మాణిక్ ప్రభుయోగిపై రచనలు, కీర్తనలు చేసి మానిక్ ప్రభు యొక్క పాదుకలను గ్రామంలో ఏర్పాటు చేయడంతో అప్పటినుండి మార్గశిర మాసం శుద్ధ చతుర్దశి రోజున దత్తాత్రేయుని జయంతిని గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తారు.ఈమేరకు భక్తులు దత్తాత్రేయుని పల్లకిలో ఉంచి గ్రామంలో ఊరేగించి పల్లకి సేవ నిర్వహించారు.అనంతరం మఠంలో ఏర్పాటు చేసిన నామకరణ మహోత్సవంలో దత్తాత్రేయున్ని ఉయ్యాలలో పడుకోబెట్టి నామకరణ మహోత్సవం నిర్వహించారు. సంతానం కలగని మహిళలు దత్తాత్రేయున్ని ఒళ్ళో ఉంచుకుంటే సంతానం ప్రాప్తిస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం, దీంతో సంతానం లేని దంపతులు దత్తాత్రేయున్ని ప్రతిమను ఒళ్ళో పెట్టుకొని సంతానం ప్రాప్తించాలని మొక్కులు మొక్కుకున్నారు.అలాగే చుట్టుప్రక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులు మఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గత నాలుగు రోజుల క్రితం ప్రారంభమైన గీతా యజ్ఞం నేటితో పూర్తికానుండగా నేడు ముగింపు యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఈకార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ బిళ్ల సుమలత అనిల్ రెడ్డి,సురేష్,మురళీధర్,సంతోషం, గంగాధర్, కమలాకర్, గంగరాజు, ముఖేష్, శ్రావణ్, పరుశురాం, గ్రామస్తులు,యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాదయాత్ర యాత్ర సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న

**బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు**

**పంచముఖి హనుమాన్, శివాలయంలో గోవులకు షెడ్డు నిర్మిస్తానని హామీ**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం ఫతే నగర్ డివిజన్ లో ఇటీవల బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు బీజేపీ భరోసా యాత్ర(పాదయాత్ర) నిర్వహించిన సమయంలో దిన్ దయాల్ నగర్ పంచముఖి హనుమాన్ దేవాలయం, శివాలయంలో గోవులకు షెడ్డు నిర్మిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. హామీలో భాగంగా స్థానికుల ఆధ్వర్యంలో చేపడుతున్న షెడ్డు నిర్మాణ పనులను, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. నిర్మాణ పనులు,దేవాలయంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. దేవాలయానికి ఎల్లప్పుడు తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నాగేష్, సాయిలు యాదవ్, విజయ్ భాస్కర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్, మల్లేష్ యాదవ్, శివ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు....

## భూ పోరాట గడ్డపై ఘనంగా

# సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ త్రీ లో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి తో కలసి సిపిఐ పార్టీ శ్రేణుల సమక్షంలో సిపిఐ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ బడుగు, బలహీన కార్మిక కర్షక నీరుపేదల సమస్యలను పరిష్కరించడమే ఏకైక లక్ష్యంగా ఆవిర్భవించిన పార్టీ అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 99 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఈ 99 వ సంవత్సరాల కాలంలో పేదల పక్షాన పోరాటాలు కొనసాగించి ఎన్నో విజయాలు సాధించిందన్నారు. అనంతరం జే.ఎన్.ఎన్. యు.ఆర్.ఎం కాలనీలో సిపిఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సిపిఐ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా నాయకులు సామెడి శేఖర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, ప్రజా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి వేణు గోపాల చారి, రంగారెడ్డి జిల్లా బిఓసి నాయకులు దాసరి ప్రసా ద్, సైదులు, నిరంజన్, ఏఐటియుసి అబ్దుల్లాపూర్మెట్ మండల అధ్యక్షులు కేతరాజు నరసింహ, పోలోజు లక్ష్మణాచారి, మహిళా సమాఖ్య నాయకురాలు వట్టి నవనీత, చెంచేటి సుజాత,కాటి అరుణ, నాగవల్లి యాదగిరి, దాది మల్ల నారాయణ, శ్రీనివాస్ సాగర్, కామిల్ల చందన, లక్ష్మీ, కేతరాజు మంజుల, చీరాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలన

**మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు దరఖాస్తులు స్వీకరణ..**

**ప్రతి గ్రామ పంచాయతీలోనూ, మున్సిపల్ వార్డులోనూ జనవరి 6వరకు దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి..**

**ప్రభుత్వం ఇచ్చిన ఐదు హామీల దరఖాస్తుల తో పాటు ఇతర పథకాలపై కూడా దరఖాస్తులు స్వీకరిస్తాం..**

**ప్రజా పాలన దరఖాస్తులు ప్రతిరోజు స్వీకరిస్తాం**

**ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణకు పక్క ప్రణాళిక..**



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు పథకాలపై ఈనెల 28వ తేదీ నుండి గ్రామపంచాయతీ మున్సిపల్ వార్డులలో దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతామని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళవారం ఐడిఓసిలోనే కలెక్టర్ కాన్ఫరెన్స్ సమావేశంలో ప్రజా పాలన కార్యక్రమం అమలుకు చేపట్ట వలసిన పలు అంశాలను రూపొందించవలసిన ప్రణాళిక పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు చేపట్టనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజల చెంతకు తీసుకు వెళ్లేందుకు పక్కా ప్రణాళిక వెళ్లాలని అధికారులకు సూచించారు. ప్రతి కుటుంబానికి ఒక దరఖాస్తు అందేలా రోజుకు రెండు గ్రామాలు చొప్పున ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డులలోనూ సమావేశాలు ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచిస్తూ ప్రతి పంచాయతీలోనూ వారం వరకు దరఖాస్తులు తీసుకుంటామని ప్రజలకు తెలియ చెప్పాలన్నారు. ప్రతి దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్సు జతపరిచి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున ఐదు కౌంటర్స్ ప్రతి పంచాయతీలో ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట జనాభా ప్రాతిపదికన అదనపు కౌంటర్లు కూడా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఇతర పథకాల కొరకు దరఖాస్తులు స్వీకరించేందుకు జనరల్ కౌంటర్ ను కూడా ఒకటి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 28, 29 తేదీలలో చిన్న గ్రామపంచాయతీలు తీసుకొని 30వ తేదీ నుండి రెండో తారీకు వరకు పెద్ద గ్రామపంచాయతీలు తీసుకోవాలన్నారు. ప్రతి సమావేశంలోనూ ప్రభుత్వం రూపొందించిన ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని అదేవిధంగా మరో ఫ్లెక్సీని గ్రామ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి సమావేశానికి ముందుగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అందులో దరఖాస్తులు నింపని వారికి నింపడం అడిగిన వాళ్లకు సలహాలు ఇవ్వాలని అన్నారు. త్రాగునీటి ఏర్పాట్లు చేపట్టా లన్నారు. అదేవిధంగా వీల్ చైర్ను కూడా సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలి టీలలో ప్రతి వార్డు లోను వార్డు వారీగా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు ప్రతి రోజు గ్రామానికి ఉదయం 7 గంటలకు చేరుకోవాలని సూచిస్తూ ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సమావేశాలు నిర్వహించడం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తులను ప్రభుత్వమే ప్రజలకు అందజేస్తుందన్నారు. కుర్చీలు ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్ల సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలనపై ప్రతి గ్రామంలోను, మున్సిపల్ వార్డులలో విస్తృత ప్రచారం చేపట్టాలని, దండోరా వేయించాలని, టామ్ టామ్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇది నాలుగు నెలలకు ఒకసారి సమావేశం ఉంటుందని తెలియజేయాలన్నారు స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పి సీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఎంఈఓ లు, డిప్యూటీ తాసిల్దారులు , వ్యవసాయ శాఖ అధికారులు మిగతా మండల స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# డిసిసిబి డైరెక్టర్ వేముల శ్రీనివాస్ అంత్యక్రియలకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ..



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముదిగొండ మండలం చిరుమర్రి గ్రామం నందు వేముల శ్రీనివాస్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. శ్రీనివాస్ ఎల్లప్పుడూ పార్టీ కోసం పనిచేసేవాడని అతని మరణం పార్టీకి తీరనిలోటని అన్నారు. నివాళులర్పించిన వారిలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డైరెక్టర్లు రామబ్రహ్మం, వేణు, ఖమ్మం బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, కార్పొరేటర్ వలరాజు , ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పీటీసీ దుర్గ ప్రసాద్ పార్టీ మండల ప్రెసిడెంట్ పోట్ల ప్రసాద్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

# కనబడటం లేదు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



పేరు : ఆంజనేయులు గౌడ్ (అంజి )వయసు 40, గ్రామం: మైలారం, మండలం: నసురుల్లా బాద్, జిల్లా: కామారెడ్డి ఈనెల 9 తేదీనాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ నుండి తన స్వగ్రామం మైలారం కు బయలుదేరాడు. కానీ ఇప్పటివరకు అతను ఇంటికి చేరుకోలేదు. ఎవరికైనా పై ఫోటోలోని వ్యక్తి కనబడీనట్లయితే దయచేసి ఈ క్రింది నెంబర్లకు సమాచారం ఇవ్వగలరని మనవి 8688413029, 9848625362, 9000687275, 9949585 452 నెంబర్లకు తెలుపగలరని వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# దత్తా జయంతి ఉత్సావాలలో పాల్గొన్న ఎంపీటీసీ

టైమ్స్ ఆఫ్ వార్త - రామరెడ్డి కామారెడ్డి ప్రతినిధి





కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మోషం పూర్ గ్రామంలో అతి పురాతన విశిష్ట దేవాలయం దత్తాద్రి స్వామి దేవాలయంలో దత్తా జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్దలతో నియమని స్టలతో వేదంపండితుల సమక్షంలో ఆలయం ప్రధాన పిఠాధిపతి ఉమాకాంత్ రావు మహారాజ్ ఆధ్వర్యంలో ఆలయం పూజారి భరద్వాజ్ మంగళవారం ఘనంగా పూజలు నిర్వహిం చారు. ఈ పూజ కార్యక్రమంలో ఉప్పల్ వాయి ఎంపీటీసీ సభ్యులు ఉమాదేవి దత్తాద్రి దంపతులు పాల్గొని భక్తులతో గీతలాపన చేశారు. ఎంపీటీసీ మాట్లాడుతు భక్తుల కొంగుబంగారం భక్తుల కోరికలు నెరవేర్చే మహాహిమలు గల దేవుడు, విష్ణువు ఈశ్వరుడు, బ్రమ్మ త్రిమూర్తుల స్వరూపం దత్తాద్రి స్వామి అని తెలిపారు. సంవత్సరంకు ఒకసారి జరిగే ఈ జయంతిలో పాల్గొన్న వారి కష్టాలు తీర్చి కోరిన కోరికలు నెరవేరుతాయని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం స్థానిక భక్తులతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రముల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (28-12-23)ff_times of varha main (13-2).qxd 12/27/2023 5:19 AM Page 8




# కోరలు చాస్తున్న కరోనా

(మొదటి పేజీ తరువాయి)..

ఏకం గా 59 మందికి వైరస్ సోకినట్టు వైద్య ఆరోగ్యశాఖ గణాంకాలు వెల్లడించాయి. అందులోనూ హైదరాబాద్‌లోనే దాదాపు 90 శాతానికి పైగా కేసులు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. రా ష్ట్రంలో గడిచిన 24 గంటల్లో 1,333 కరోనా పరీక్షలు చేయగా 8 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంగళవారం కరోనా బులిటెన్ విడుదల చేసింది. కొత్తగా నమోదైన కేసుల్లో హైదరాబాద్‌లోనే 8 కేసులు నమోదయ్యాయి. ఒక్కరోజు వ్యవధిలో ఈ మహమ్మారి నుంచి నలుగురు కోలుకోగా.. మరో 59 మంది ఐసోలేషన్‌లో ఉన్నట్లు వైద్యారోగ్య శాఖ తెలిపింది. మరో 30 మంది రిపోర్టులు రావాల్సి ఉందని ఆరోగ్య శాఖ పేర్కొంది. రాష్ట్రంలో కొవిడ్ నమోదవుతున్నందున ప్రభుత్వం అప్రమత్త మైంది. కొవిడ్ పరీక్షలు పెంచి పాజిటివ్ వచ్చిన వారికి చికిత్సలు అందించేందుకు ఆసుపత్రులను సిద్ధం చేసింది. పిల్లలు, వృద్ధులు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో ఉన్నవారు సమూహంగా ఉన్న జనంలోకి వెళ్లకపోవడం, మాస్క్ ధరించడం మంచిదని తెలిపారు. రోగనిరోధక శక్తి పెంచేందుకు సంతులిత ఆహారం తీసుకోవాలనన్నారు. ప్రభుత్వం తెలిపిన కొవిడ్ నియమాలను తప్పక పాటించాలని సూచించారు.

### అవి కొవిడ్ మరణాలు కావు :

అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్సల నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ ఇద్దరు రోగులు మృతి చెందారు. ఇన్ పేషంట్లుగా చికిత్సలు పొందుతున్న నేపథ్యంలో



వారి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. కాగా చికిత్సల నేపథ్యంతో వారికి నిర్వహించిన కొవిడ్ పరీక్షల నివేదిక మరుసటి రోజు రావడంతో వారికి కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. అయితే ఉస్మానియా ఆసుపత్రిలో కరోనా తో చికిత్సలు పొందుతూ ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి. నాగేందర్ వివరణ ఇచ్చారు. కొవిడ్ లక్షణాలతో వారు చికిత్సలకు రాలేదని, వారు అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ మృతి చెందిన తర్వాత వారికి కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న బండ్లగూడ దూద్‌బౌలీ ప్రాంతానికి చెందిన మహ్మద్ సుభాన్ (62) చికిత్సల నిమిత్తం ఈ నెల 14వ తేదీన ఉస్మానియా ఆసుపత్రిలో చేరాడు. ఎడమ జఠరిక (గుండె సంబంధిత వ్యాధి) శ్వాసకోస వంటి అనారోగ్య ఇబ్బందులతో చికిత్సలు పొం దుతున్నారు. కాగా అతనికి కొవిడ్ లక్షణాలున్న ట్లు అనుమానించిన వైద్యులు ఈనెల 22న కొవిడ్ పరీక్షలు నిర్వహించారు. గుండె, ఊపిరితిత్తులు ఫెయిల్ కావడంతో సుభాన్ ఆరోగ్య పరిస్థితి విషమించి, ఈ నెల 24వ తేదీన మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. అతను మృతి చెందిన మరుసటి రోజున కొవిడ్ పరీక్ష నివేదికలో మహ్మద్ సుభాన్‌కు కొవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. కాగా అదే విధంగా కిషన్‌బాగ్ ప్రాంతానికి చెంది న మహ్మద్ యూసుఫ్ (42) శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతూ చికిత్సల నిమిత్తం ఈ నెల 19వ తేదీన ఉ స్మానియా ఆసుపత్రిలో చేరాడు. యూసుఫ్‌ను ఇన్ పేషంట్‌గా చేర్చుకుని మె డిసిన్ విభాగం వైద్యులు చికిత్సలు నిర్వహిస్తున్నారు. చికిత్సల్లో భాగంగా ఈ నెల 20న యూసుఫ్‌కు కొవిడ్ పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న మహ్మద్ యూసుఫ్ ఆరోగ్య పరిస్థితి వికటించడంతో 22న మృతి చెందాడు. మృతి చెందిన అనంతరం కొవిడ్ పరీక్ష నివేదికలో మహ్మద్ యూసుఫ్‌కు కొవిడ్ సోకినట్లు తేలిందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. వీరిద్దరిలో ఎవ్వరూ కూడా కొవిడ్ లక్షణాలతో చికిత్సల నిమిత్తం రాలేదని, ఇతరత్రా అనారోగ్య కారణాలతో వచ్చినప్పటికీ చికిత్సల్లో భాగంగా కోవిడ్ పరీక్షలు చేసినట్లు డ్యూటీ ఆర్‌ఎంవో డాక్టర్ మహ్మద్ రఫీ తెలిపారు.

### మరో ముగ్గురికి కొవిడ్ చికిత్సలు

ఉస్మానియా ఆసుపత్రిలో కొవిడ్ పాజిటివ్ రావడంతో మరో ముగ్గురికి ఐసోలేషన్ వార్డులో ఉస్మానియా వైద్యులు చికిత్సలు నిర్వహిస్తున్నారు. కొవిడ్ ఇతర లక్షణాలతో ఆసుపత్రిలో చేరిన 12 ఏళ్ల బాలికతో పాటు రాజేంద్రనగర్‌కు చెందిన పల్లె లక్ష్మణ్ (36), వికారాబాద్ జిల్లా ధారూర్ ప్రాంతానికి చెందిన పార్వతమ్మ (62)లు ఈ నెల 20న చికిత్సల నిమిత్తం ఉ స్మానియా ఆసుపత్రిలో చేరగా, వారికి కొవిడ్ పాజిటివ్‌గా తేలడంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐసోలేషన్ వార్డులో వారికి చికిత్సలు అందిస్తున్నారు.

## హామీలు నెరవేర్చండి..

(మొదటి పేజీ తరువాయి)..

కేవలం రెండింటికే ఆమోదం లభించగా మిగతా 12 రహదారుల అప్‌గ్రేడ్‌కు గ్రీన్ సిగల్ ఇవ్వాలి, ములుగు కేంద్రంగా ఏర్పాటు అవుతోన్న సమ్మక్క-సారక్క ట్రైబల్ సెంట్రల్ యూనివర్సిటీ లో 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు అనుమతి ఇవ్వాలి. ఏపీ పునర్విభజన చట్టం-2014 లోపేర్కొన్నట్టు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉక్కు కర్మాగారం (బయ్యారం స్టీల్ ప్లాంట్) ఏర్పాటు చేయాలి. అలాగే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు - చేయాల్సి ఉండగా పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది. దానికి అదనంగా విభజన చట్టంలో ఇచ్చిన హామీ ప్రకారం కోచ్ ఫ్యాక్టరీ నీ ఏర్పాటు చేయాలి, 2010లో అప్పటి కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌కు ప్రకటించిన వాటిని సత్వరమే పునరుద్ధరించాలి, పీఎం మిత్ర కింద గుర్తించిన ఏడు మెగా జౌళి పార్కుల్లో వరంగల్‌లోని కాకతీయ మెగా జౌళి పార్కును బ్రౌన్ ఫీల్డ్ పార్కుగా ప్రకటించాలి. అలాగే ఈ ప్రాజెక్ట్ కు రావల్సినన్ని నిధులు రానందున వెంటనే దానిని గ్రీన్‌ఫీల్డ్‌లోకి మార్చాలి, ప్రతి రాష్ట్రానికి ఐఐఎం మంజూరు చేయాలనే ప్రతిపాదన ఆధారంగా హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలి. ఇందుకు కావాల్సిన స్థలం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఉ మ్మడి రాష్ట్రంలో ఉన్న రెండు సైనిక స్కూల్స్ రాష్ట్ర విభజనతో ఏపీకి వెళ్లిపోయాయి. అందువల్ల తెలంగాణలో కొత్తగా సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో సైనిక స్కూల్ ఏర్పాటు చేయాలి.దేశ డిఫెన్స్ రంగానికి సంబంధించిన హెడ్ ఆఫీసులు అన్ని ప్రాంతాల్లో ఉన్నా దక్షిణాదిలో లేనందున పుణెలో ఉన్న హెడ్ ఆఫీసును సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు తరలించాలి. ఏపీ పునర్విభజన చట్టం 9వ షెడ్యూల్‌లోని ప్రభుత్వ సంస్థల విభజన, 10 షెడ్యూల్‌లోని సంస్థల అంశాలను పరిష్కరించాలి. ఢిల్లీలోని ఉమ్మడి ఏపీ/తెలంగాణ భవన్ విభజనకు సహకరించాలి.

## పుష్ప-2 షూట్‌లో బిజీగా అల్లు అర్జున్

### తదుపరి చిత్రంపై ఇప్పటి నుంచే ప్లాన్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం 'పుష్ప-2' చిత్రంతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్‌సిటీలో చిత్రీకరణ జరుగుతోంది. జాతర నేపథ్యంలో సాగే పాటను చిత్రీకరిస్తున్నారు. అల్లు అర్జున్, రష్మిక మందన్నాపై ఈ పాటను చిత్రీకరిస్తున్నారు. వచ్చే ఏడాది ఆగస్టు 15న విడుదల చేసేలా షూటింగ్ పార్ట్ పూర్తి చేస్తున్నారు. పుష్ప-2 తర్వాత బన్నీ చేయబోయే చిత్రం గురించి ఓ ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతోంది. జవాన్ తో సూపర్‌హిట్ అందుకున్న యంగ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ నెక్ట్స్ ప్రాజెక్ట్ ఉంటుందని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ఉండబోతోందట. ఇందులో బన్నీ ఓ కొత్త లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. వచ్చే ఏడాదిలో ఈ చిత్రం ప్రారంభించాలని అట్లీ అనుకుంటున్నారట. ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నాయనీ.. త్వరలోనే దీనికి సంబంధిత వార్తలు వెల్లడించనున్నారని టాక్ వినిపిస్తోంది. 'పుష్ప 2' షూటింగ్ పూర్తి కాగానే అట్లీ ప్రాజెక్ట్‌పై బన్నీ పూర్తి దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. 'జవాన్' విజయం సాధించిన సందర్భంగా అల్లు అర్జున్ జవాన్ టీమ్‌ను అభినందిస్తూ ట్వీట్ చేశారు. ఆ పోస్ట్‌కు అట్లీని, మ్యూజిక్ దర్శకుడు అనిరుద్ధ్‌ను ట్యాగ్ చేసి 'నా సినిమాకు కూడా ఇలానే మ్యూజిక్ అందించాలని పేర్కొన్నారు.


# అయోధ్య ప్రతిష్ఠాపనకు ప్రభాస్‌కు ఆహ్వానం

### పలువురు సినీ ప్రముఖులకు ఆహ్వానాలు

అయోధ్య రామాలయం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు సాగుతున్నాయి. వచ్చే ఏడాది జనవరి 22న విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా జరుగనున్నది. ఈ వేడుకలకు ఓ వైపు చకాచకా ఏర్పాట్లు సాగుతున్నాయి. మరో వైపు శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వేడుకకు హాజరుకావాలని ప్రముఖులకు ఆహ్వానాలను పంపుతున్నది. ఇందులో భాగంగా ఇప్పటికే దేశంలోని పలువురు రాజకీయ నేతలకు ఆహ్వానాలు అందిన విషయం తెలిసిందే. తాజాగా సినీపరిశ్రమకు చెందిన పలువురు స్టార్స్‌కు ఆహ్వానాలు అందాయి. ఆదిపురుష్' సినిమాలో శ్రీరాముడి పాత్రను పోషించిన దక్షిణాది పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కు తాజాగా ఆహ్వానం అందింది. ఆయనతోపాటు కన్నడ స్టార్ యశ్, బాలీవుడ్ స్టార్స్ రణ్‌బీర్ కపూర్, ఆలియా భట్, అజయ్ దేవ్‌గణ్, సన్నీ దేవోల్, టైగర్ ష్రాఫ్, ఆయుష్మాన్ ఖురానా కూడా అతిథుల జాబితాలో ఉన్నట్లు సినీ వర్గాల సమాచారం. ఇటు అమితాబ్ బచ్చన్, అక్షయ్ కుమార్, చిరంజీవి, రజినీకాంత్, మోహన్‌లాల్, సంజయ్ లీలా బన్సాలీ, మాధురి దీక్షిత్, అనుపమ్ ఖేర్, ధనుష్, రిషబ్ శెట్టికి కూడా ఆహ్వానాలు అందినట్లు నిర్మాత మహావీర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. జనవరి 22న ఆలయంలో ప్రాణ ప్రతిష్టకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జనవరి 16న వేడుకలు మొదలై.. అదే నెల 22న ముగియనున్నాయి. జనవరి 15 నాటికి వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ పేర్కొన్నారు. 22న గర్భాలయంలో రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన జరుగనుండగా.. ప్రధాని మోదీ హాజరవనున్నారు. ఈ వేడుకకు రాజకీయ నాయకులతోపాటు బౌద్ధ మత గురువు దలైలామా, ముఖేష్ అంబానీతో పాటు నటీనటులు, పారిశ్రామికవేత్తలు, ప్రముఖులు హాజరవనున్నారు. మరో వైపు అయోధ్య రామాలయం ప్రారంభోత్సవ నేపథ్యంలో దేశమంతా వేడుకలు నిర్వహించనున్నారు.



## రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తండేల్




టాలీవుడ్‌లో త్వరలో సందడి చేయబోతున్న క్రేజీ కాంబోల్లో ఒకటి అక్కినేని నాగచైతన్య -చందూ మొండేటి. తాజాగా ఈ ఇద్దరూ రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తండేల్ మూవీ చేస్తున్నారని తెలిసిందే. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చైతూ మాస్ లుక్‌లో కనిపిస్తూ అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. లైట్స్ ఆన్.. స్టార్ట్ కెమెరా.. యాక్షన్ అంటూ తండేల్ షూటింగ్ మొదలుపెట్టేసింది చైతూ టీం. నాగచైతన్య, ఇతర నటీనటులపై వచ్చే సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. తండేల్‌లో లవ్‌స్టోరీ తర్వాత చైతూ, సాయిపల్లవి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీలో సాయిపల్లవి శ్రీకాకుళం అమ్మాయిగా కనిపించనుంది. ఇప్పటికే తెలంగాణ యాసలో వినోదాన్ని పంచిన సాయిపల్లవి.. ఈ సారి శ్రీకాకుళం యాసలో పక్కా విలేజ్ గాళ్‌గా ఎలా అలరిస్తుందనేది చూడాలి మరి. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా ఈ చిత్రం వస్తున్నట్టు సమాచారం. చైతూ కెరీర్‌లోనే అత్యధికంగా రూ.70 కోట్ల భారీ బడ్జెట్‌తో వస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. తండేల్‌కు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. టాప్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు.
కార్తికేయ, సవ్యసాచి, కార్తికేయ 2, ప్రేమమ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న చందూమొండేటి నుంచి వస్తున్న సినిమా కావడం.. శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్ స్టోరీ అవడంతో సినిమాపై అంచనాలు పెరిగిపోతున్నాయి.

## అంబాజీపేట మ్యారేజి బ్యాండు




కలర్‌ఫోటో ఫేం సుహాస్ కాంపౌండ్ నుంచి వస్తున్న చిత్రాల్లో ఒకటి అంబాజీపేట మ్యారేజి బ్యాండు. దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో శివానీ నగరం హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచుతున్నాయి. ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన గుమ్మా సాంగ్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది. కాగా ఈ సినిమా రిలీజ్ అప్‌డేట్‌పై క్లారిటీ ఇచ్చేసింది సుహాస్ టీం. మూవీని వచ్చే ఫిబ్రవరి 2న విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ కొత్త పోస్టర్‌ను షేర్ చేశారు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. హీరోహీరోయిన్ల మధ్య సరదా లవ్ ట్రాక్‌తో సాగుతున్న గుమ్మా సాంగ్ మ్యూజిక్ లవర్స్ ను ఇంప్రెస్ చేస్తుండగా.. మేకింగ్ వీడియో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. సుహాస్ టీజర్‌లో ఓ వైపు హెయిర్ సెలూన్ నడిపిస్తూ.. మరోవైపు మ్యారేజి బ్యాండు టీంలో కలిసి పనిచేస్తూ.. శివానీతో లవ్‌లో పడే యువకుడిగా ఫన్, సీరియస్‌గా ఎంటర్‌టైన్ చేయనున్నట్టు తెలియజేశాడు డైరెక్టర్. హీరోహీరోయిన్ల ఫన్నీ లవ్ ట్రాక్, ఇతర సీరియస్ అంశాల చుట్టూ తిరిగే స్టోరీతో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేశాడు. సుహాస్ అండ్ మ్యారేజ్ బ్యాండ్ టీం సాగించే ఫన్ రైడ్‌తో సినిమా ఉండబోతున్నట్టు టీజర్‌తో తెలిసిపోతుంది. ఈ మూవీలో పుష్ప ఫేం జగదీశ్ ప్రతాప్ బండారి, గోపరాజు రమణ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గీతా ఆర్ట్స్ 2, మహాయణ మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

## క్లీంకారతో బిజీగా చెర్రీ దంపతులు



రామ్ చరణ్ , ఉపాసన కామినేని దంపతులు ఇప్పుడు క్లీంకారతో బిజీగా ఉన్నారు. వీళ్ళిద్దరూ చాలామంది దంపతులకి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. అలాగే ఇద్దరూ తమ వ్యక్తిగత పనులతో ఎంతో బిజీగా ఉంటూ కూడా పాప క్లీంకార కోసం ఇద్దరూ తమ కాలాన్ని వెచ్చిస్తున్నారు. అలాగే పండగలు వచ్చినప్పుడు కుటుంబ సభ్యులతో కాలం గడుపుతున్నారు, అందుకే వీళ్ళిద్దరూ బెస్ట్ కపుల్ అనే కాకుండా, బెస్ట్ పేరెంట్స్ అని కూడా అందరూ అంటున్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా రామ్ చరణ్, ఉపాసన ఇద్దరూ తమ పాపతో ఈ పండగని ఆనందంగా జరుపుకున్నారు. ఉపాసన తన ఇన్ స్టాగ్రామ్ లో కొన్ని ఫోటోస్ షేర్ చేశారు. అందులో రామ్ చరణ్, ఉపాసన పాపతో వున్న ఫోటోస్ కాకుండా, అల్లు అర్జున్, స్నేహ దంపతులతో వున్న ఫోటోస్ కూడా షేర్ చేశారు. అలాగే మెగా కుటుంబానికి సంబదించిన అందరితో క్రిస్మస్ పండగ ఎంత బాగా చేసుకున్నారు అన్న విషయం కూడా చెప్పడానికి అందరితో ఒక ఫోటో షేర్ చేశారు. స్నేహితురాలు అయిన నమ్రత శిరోద్కర్ తో కూడా వున్న ఫోటోని షేర్ చేశారు ఉ పాసన. కుమార్తెతో వున్న ఫోటో ఇప్పుడు బాగా వైరల్ అవుతోంది అని అంటున్నారు.

## విడుదలకు సిద్ధంగా డెవిల్

సినీ లవర్స్.. ఈ డిసెంబర్ నెలను ఎంతగానో ఎంజాయ్ చేశారు. పాన్ ఇండియా రేంజ్‌లో యానిమల్, డంకీ, సలార్ వంటి భారీ బడ్జెట్ చిత్రాలు విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పుడు అందరి దృష్టి నందమూరి కళ్యాణ్ రామ్ స్పై థ్రిల్లర్ 'డెవిల్' సినిమాపై పడింది. ఈ ఏడాది భారీ అంచనాలతో వచ్చిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు అలాంటి అంచనాలతో 'డెవిల్' రానుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది.గత ఏడాది బింబిసార వంటి సోషియో ఫాంటసీ చిత్రంతో బ్లాక్ బస్టర్ సాధించాడు కళ్యాణ్ రామ్. ఈ ఏడాదిని 'డెవిల్'తో ఘనంగా పూర్తి చేయాలనుకుంటున్నాడు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్‌లకు అద్భుత స్పందన లభించింది. బ్రిటీష్ కాలంలో గూఢచారి ఎలా ఉండేవారనే విషయాన్ని అసలు ఎవరూ ఊహించలేరు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066